KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక



జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 06 సంచిక : 51 పేజీలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం - 05 - ఆగస్టు - 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar.

## ఆదోని ప్రభుత్వ స్కూల్లో 'నో అడ్మిషన్ల' బోర్డు ఏర్పాటు



- ఈ ఏడాది 400 మందికి పైగా కొత్తగా చేరిక
- మొత్తం 1,725కి చేరిన విద్యార్థుల సంఖ్య
- స్కూల్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించిన మంత్రి నారా లోకేశ్
- ప్రభుత్వ విద్యపై పెరిగిన నమ్మకానికి ఇదే నిదర్శనమన్న మంత్రి
- ప్రతి స్కూల్లోనూ ఇదే పరిస్థితి రావాలని ఆకాంక్ష

అమరావతి : ప్రభుత్వ పాఠశాలలు అంటే ఒకప్పుడు చిన్నచూపు చూసే పరిస్థితి నుంచి, ఇప్పుడు సీట్లు దొరకని స్థాయికి చేరుతున్నాయి.

2

# రాష్ట్ర స్థూల ఉత్పత్తిపై సీఎం చంద్రబాబు సమీక్ష


- 2029 నాటికి తలసరి ఆదాయం రూ. 5.42 లక్షలకు పెంచాలని లక్ష్యం
- ప్రతి ప్రభుత్వ శాఖకు పనితీరును కొలిచే ఇండికేటర్లు తప్పనిసరి
- ఉత్పత్తులకు విలువ జోడించడం ద్వారానే జీఎస్డీపీ వృద్ధి సాధ్యం
- ప్రజలకు నాణ్యమైన జీవన ప్రమాణాల కల్పనే ప్రభుత్వ ధ్యేయం



మిగతాది 2లో

అమరావతి : పీపుల్ (ప్రజలు), విజన్ (దార్శనికత), నేచర్ (ప్రకృతి), టెక్నాలజీ (సాంకేతికత)... అనే నాలుగు అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ పాలన సాగిస్తేనే అత్యుత్తమ ఫలితాలు సాధించగలమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వ ప్రణాళికలు ఉండాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. సోమవారం సచివాలయంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్డీపీ), కీలక పనితీరు సూచికలపై (కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్) ప్రణాళికా శాఖ సహా పలువురు ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ, "ప్రజలనే కేంద్రంగా చేసుకొని, భవిష్యత్ విజన్‌తో స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలను

## మందు బాబులకు గుడ్ న్యూస్



- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు.
- గీత కార్మిక వర్గాలకు 10 శాతం షాపులు కేటాయించాలని నిర్ణయించారు.

అమరావతి, ఆగస్ట్ 04: రాష్ట్రంలో మద్యం పాలసీ గడువు మరి కొద్ది రోజుల్లో ముగియనుంది. ఈ నేపథ్యంలో కొత్త మద్యం విధానాన్ని అమలు చేయాలని చంద్రబాబు సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా కొత్త మద్యం విధానాన్ని సెప్టెంబర్ 1వ తేదీ నుంచి అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మంత్రి వర్గ ఉప సంఘం నివేదిక ఆధారంగా ఈ కొత్త మద్యం విధానాన్ని అమలు చేయనుంది. మద్యం పాలసీ అంటే ఆదాయం కాదు.. ప్రజల ఆరోగ్యం ముఖ్యమనే విధంగా ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తుంది. దీంతో ఆల్కాహాల్ కంటెంట్ తక్కువ ఉండే మద్యం విక్రయాలతో నష్టం తగ్గించ వచ్చునని భావిస్తుంది. అంటే.. మద్యం కారణంగా పేదల ఇళ్లు, మిగతా..2లో

## రాష్ట్రపతితో ప్రధాని, హెూంమంత్రి వరుస భేటీలు..

- రాష్ట్రపతితో గంటల వ్యవధిలో భేటీ అయిన ప్రధాని, హెూంమంత్రి
- జమ్ము కశ్మీర్‌కు రాష్ట్ర హెూదా పునరుద్ధరణ కోసమంటూ ప్రచారం
- ఆర్టికల్ 370ను రద్దు చేసి ఆరేళ్లు



ఢిల్లీ : రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా వరుసగా సమావేశమయ్యారు. ఆదివారం గంటల వ్యవధిలోనే వీరు రాష్ట్రపతితో భేటీ అయ్యారు. ఈ వరుస సమావేశాలపై . మిగతా..2లో

## రాహుల్ గాంధీపై సుప్రీంకోర్టు ఆగ్రహం

- చైనాతో సరిహద్దులో భారత సైన్యం సరిగా పోరాడలేదన్న రాహుల్
- పరువు నష్టం కేసు దాఖలు చేసిన బీజేపీ నేత
- ఈ కేసుపై స్టే ఇచ్చిన అత్యున్నత న్యాయస్థానం
- ఆచితూచి వ్యాఖ్యలు చేయాలంటూ రాహుల్ కు హితవు



2

ఢిల్లీ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత సైన్యం గురించి చేసిన వ్యాఖ్యలపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. "దేశభక్తి ఉన్న ఏ భారతీయుడూ ఇలాంటి వ్యాఖ్యలు చేయడు" అని కోర్టు అభిప్రాయపడింది. అయితే, ఈ వ్యాఖ్యలకు సంబంధించిన

## ప్రతి భారతీయుడి ప్రశ్నలకు మోదీ ప్రభుత్వం సమాధానం అదే




- తిరస్కరించు, దృష్టి మరల్చు, అబద్ధం చెప్పు, సమర్థించు అనే విధానం అనుసరిస్తోందని ఎద్దేవా
- మన సైనికులు దేశం కోసం వీరోచితంగా పోరాడి ప్రాణాలను త్యాగం చేశారన్న రమేశ్
- చైనా మన భూభాగంలోకి చొరబడలేదని ప్రధాని క్లీన్ చిట్ ఇచ్చారని ఆరోపణ

ఢిల్లీ : దేశభక్తి కలిగిన ప్రతి భారతీయుడు అనేక ప్రశ్నలు లేవనెత్తినప్పటికీ, సమాధానాలు ఇవ్వడానికి బదులు, మోదీ ప్రభుత్వం గత ఐదేళ్లుగా 'తిరస్కరించు, దృష్టి మరల్చు, అబద్ధం చెప్పు, సమర్థించు' అనే విధానాన్ని అనుసరిస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ విమర్శించారు. 2020లో గాల్వాన్ లోయలో మన సైనికులు దేశం కోసం వీరోచితంగా పోరాడి ప్రాణాలను త్యాగం చేశారని ఆయన అన్నారు. మిగతా..2లో

## విశాఖలో రైల్వే జోన్‌కి అడుగులు - డెక్ భవనంలో కార్యాలయం

- విశాఖలో దక్షిణ కోస్తా రైల్వేజోన్ కార్యకలాపాలను పట్టాలెక్కించడానికి ప్రయత్నాలు
- త్వరలో 'డెక్' భవనంలో కార్యకలాపాలు



అమరావతి : విశాఖలో దక్షిణ కోస్తా రైల్వేజోన్ కార్యకలాపాలను త్వరితగతిన పట్టాలెక్కించడానికి ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. తాత్కాలికంగా సిరిపురంలో వీఎంఆర్‌డీఏకు చెందిన డెక్ భవనంలో జోన్ జనరల్ మేనేజర్ (జీఎం) కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. ఇటీవల జీఎం సందీప్ మాథుర్ భవనాన్ని పరిశీలించారు. త్వరలో ఫర్నిచర్, ఇంటీరియర్ పనులకు సంబంధించి టెండర్లు పిలవనున్నారు. 45 రోజుల్లోగా పూర్తి చేసి దసరా నాటికి జీఎం కార్యాలయాన్ని అధికారికంగా అందుబాటులోకి తీసుకు రానున్నట్లు సమాచారం. మిగతా..2లో


## ట్రంప్? సుంకాల దెబ్బతో ఆక్వా రంగం కుదేలు - నష్టాల్లో రొయ్య రైతులు

- 7 నుంచి అమల్లోకి అమెరికా 25 శాతం సుంకాలు
- రొయ్యల ఎగుమతులు, ధరలపై పెను ప్రభావం



ఢిల్లీ : ప్రతీకార సుంకాలతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన తెంపరితనాన్ని నెగ్గించుకున్నారు. భారత్ దిగుమతులపై 25 శాతం సుంకాలు విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇవి ఈ నెల 7 నుంచి అమల్లోకి రానున్నాయి. దీంతో రొయ్యల ఎగుమతులు, ధరలపై తీవ్ర ప్రభావం పడనుంది. 'నష్టం వాటిల్లిన ప్రతిసారీ వచ్చే పంట బాగుంటుందన్న ఆశతో ఉన్నా, అమెరికా సుంకాల నేపథ్యంలో సాగు చేయాలంటే వెన్నులో వణుకు పుడుతోంది' అని ఏలూరు జిల్లా కొండంగికి చెందిన ఓ రొయ్యల రైతు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏప్రిల్ నుంచి కష్టాలు : ఏప్రిల్‌లో ట్రంప్ తొలిసారి సుంకాలపై చేసిన ప్రకటనతో ఉమ్మడి పశ్చిమలోని ఆక్వా రైతులకు కష్టాలు మొదలయ్యాయి. ఒక్క రోజులో 100 కౌంటు కిలో మిగతా..2లో

## కవితకు షాక్ ఇచ్చి కోర్టు



2

- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు కోర్టు షాక్ ఇచ్చింది.
- రాష్ట్ర గవర్నర్‌పై సుప్రీంకోర్టులో కేసు వేయండంటూ అధికార పార్టీ నేతలకు హితవు పలికారు.
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కచ్చితంగా వస్తాయనే నమ్మకం తనకు ఉందని

హైదరాబాద్, ఆగస్ట్ 04: ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా చేపట్టిన 72 గంటల నిరాహార దీక్షను విరమిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోమవారం హైదరాబాద్‌లో ప్రకటించారు.

# తప్పు మొత్తం కేసీఆర్ దే..

- మాజీ సీఎం కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడే మేడిగడ్డ కూలిపోయిందని మంత్రి ఉత్తమ్ కుమార్ ఆరోపించారు.
- గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ కోసం అధిక వడ్డీలతో రూ.84వేల కోట్లు అప్పు తెచ్చిందని తెలిపారు.
- రుణాలు తెచ్చే విషయంలో అప్పటి బీఆర్ఎస్ నాయకులు అవకతవకలకు పాల్పడ్డారని విమర్శించారు.



మిగతాది 2లో

హైదరాబాద్: మాజీ సీఎం కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడే మేడిగడ్డ కూలిపోయిందని మంత్రి ఉత్తమ్ కుమార్ ఆరోపించారు. ఆయన ఇవాళ (సోమవారం) మీడియాతో మాట్లాడారు.. గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ కోసం అధిక వడ్డీలతో రూ.84వేల కోట్లు అప్పు తెచ్చిందని తెలిపారు. రుణాలు తెచ్చే విషయంలో అప్పటి బీఆర్ఎస్ నాయకులు అవకతవకలకు పాల్పడ్డారని విమర్శించారు.

### డిజైన్ మార్చారు..

తుమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్ట్ కట్టాలని గతంలో నిర్ణయించినట్లు

## హైదరాబాద్‌లో కుండపోత వర్షం.. జలదిగ్బంధంలో కీలక ప్రాంతాలు..

- హైదరాబాద్ నగరం కుండపోత వర్షంతో తడిసి ముద్దయింది.
- సిటీలోని పలు కీలక ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి.
- వందలాది మంది విద్యార్థులు, ప్రజలు ఎక్కడివారక్కడ చిక్కుకుపోయారు.
- జీహెచ్ఎంసీ, హైడ్రా అత్యవసర బృందాలను రంగంలోకి దించాయి.



హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో కుండ పోత వర్షం కురుస్తోంది. సిటీలోని పలు ప్రాంతాల్లో వర్షం బీభత్సం సృష్టించింది. భాగ్యనగరంలోని అనేక ప్రాంతాలు భారీ ఎత్తున వర్షపు నీరు నిలిచిపోయింది. సెక్రటేరియట్ బస్టాప్స్ సిటీ సెంట్రల్ జోన్ నీట మునిగాయి. ట్యాంక్ బండ్-సెక్రటేరియట్ మార్గంలో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ఖైరతాబాద్, లక్డీకాపూల్, హిమాయత్ నగర్, నారాయణగూడ పరిసర ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఖైరతాబాద్ మెట్రో స్టేషన్ కింద నిలిచిపోయిన వర్షపు నీరు నిలిచి పోవడంతో.. ఖైరతాబాద్-పంజాగుట్ట మార్గంలో వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. ఖైరతాబాద్ వాటర్ బోర్డు కార్యాలయం వెనుక ఓ ప్రైవేట్ స్కూల్ నీట మునిగింది. వందలాది మంది విద్యార్థులు. మిగతా..2లో

## రాష్ట్రపతితో ప్రధాని, హెూంమంత్రి వరుస భేటీలు..

అధికారిక ప్రకటన వెలువడనప్పటికీ, పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. జమ్ము కశ్మీర్‌కు రాష్ట్ర హెూదా పునరుద్ధరణ కోసమే ఈ భేటీలు జరిగాయని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతోంది. ఆర్టికల్ 370 రద్దు చేసి ఆరేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ఈ సమావేశాలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. బ్రిటన్, మాల్దీవుల పర్యటన తర్వాత రాష్ట్రపతిని ప్రధాని నరేంద్ర మోదీ కలవడం ఇదే మొదటిసారి. ఆ తర్వాత కొన్ని గంటలకు రాష్ట్రపతితో అమిత్ షా సమావేశమయ్యారు. హెూంమంత్రి ఆ తర్వాత జమ్ము కశ్మీర్ నేతలను కలిశారు. జమ్ము కశ్మీర్‌కు ప్రత్యేక హెూదాను కల్పించే ఆర్టికల్ 370ని కేంద్రం 2019 ఆగస్టు 5న రద్దు చేసింది. రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. అదే ఆగస్టు 5కు రెండు రోజుల ముందు కీలక భేటీలు జరగడం గమనార్హం. కచ్చితమైన గడువును నిర్దేశించనప్పటికీ, రాష్ట్ర హెూదా పునరుద్ధరణకు పలుమార్లు ప్రధాని మోదీ, హెూంమంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు.

## రాహుల్ గాంధీపై సుప్రీంకోర్టు ఆగ్రహం

పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి తాత్కాలిక ఊరట లభించింది. ఇటీవల ఒక కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, “మన భారత ఆర్మీ చైనా సరిహద్దులో సరైన విధంగా పోరాడలేదు” అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నాయకుడు ఒకరు రాహుల్ గాంధీపై పరువు నష్టం కేసు దాఖలు చేశారు. ఈ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు రాహుల్ గాంధీ వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుపట్టింది. అయినప్పటికీ, కోర్టు ఈ కేసుపై స్టే జారీ చేసింది. రాహుల్ గాంధీ తరపున వాదించిన న్యాయవాది, ఆయన వ్యాఖ్యలను వక్రీకరించారని, సైన్యాన్ని అవమానించే ఉద్దేశం రాహుల్ గాంధీకి లేదని కోర్టులో వాదించారు. ఈ వాదనను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు, పరువు నష్టం కేసుపై స్టే ఇచ్చింది. అయితే, రాహుల్ గాంధీ వంటి బాధ్యతాయుత రాజకీయ నాయకులు ఇలాంటి వ్యాఖ్యలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని కోర్టు సూచించింది.

## ఆదోని ప్రభుత్వ స్కూల్లో ‘నో అడ్మిషన్ల’ బోర్డు ఏర్పాటు

దీనికి నిదర్శనంగా నిలుస్తోంది ఆదోనిలోని మున్సిపల్ నెహ్రూ మెమోరియల్ హైస్కూల్. ఈ పాఠశాలలో ప్రవేశాలు పూర్తవడంతో ఏకంగా ‘నో అడ్మిషన్’ అంటూ బోర్డు పెట్టడం పట్ల రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే, ఆదోని నెహ్రూ మెమోరియల్ హైస్కూల్‌లో ఈ విద్యా సంవత్సరంలో రికార్డు స్థాయిలో విద్యార్థులు చేరారు. ఇప్పటికే పాఠశాల సామర్థ్యం మేరకు 1,725 మంది విద్యార్థులు ఉండగా, ఈ ఒక్క ఏడాదే అన్ని తరగతుల్లో కలిపి 400 మందికి పైగా కొత్త విద్యార్థులు చేరారు. దీంతో ఇకపై కొత్త అడ్మిషన్లు తీసుకునే అవకాశం లేకపోవడంతో పాఠశాల యాజమాన్యం ‘నో అడ్మిషన్’ బోర్డును ప్రదర్శించింది. ఈ విషయంపై స్పందించిన మంత్రి నారా లోకేశ్, ప్రభుత్వ విద్యపై ప్రజల్లో పెరుగుతున్న నమ్మకానికి ఆదోని పాఠశాలే ఒక చక్కటి ఉదాహరణ అని పేర్కొన్నారు. “నో అడ్మిషన్ బోర్డు చూసి చాలా ఆనందించాను. అడ్మిషన్లు ముగిశాయని చెబుతున్నా, ‘మా ఒక్క పిల్లాడినైనా చేర్చుకోండి సార్’ అని తల్లిదండ్రులు బతిమాలుతున్నారని ప్రధానోపాధ్యాయుడు ఫయాజుద్దీన్ చెప్పడం ప్రభుత్వ విద్యకు దక్కిన గౌరవం” అని లోకేశ్ తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫయాజుద్దీన్‌తో పాటు, ఉపాధ్యాయులు, సిబ్బందికి మంత్రి లోకేశ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలోనూ ఇలాంటి బోర్డులు కనిపించాలని ఆయన ఆకాంక్షించారు. తల్లిదండ్రుల్లో ప్రభుత్వ విద్య పట్ల నమ్మకం కలిగించిన ఉపాధ్యాయులే ‘ఏపీ మోడల్ ఎడ్యుకేషన్’ను తీర్చిదిద్దే నిజమైన రథసారథులు అని మంత్రి లోకేశ్ కొనియాడారు.

## ప్రతి భారతీయుడి ప్రశ్నలకు మోదీ ప్రభుత్వం సమాధానం అదే

కానీ ఆ తర్వాత మాట్లాడిన ప్రధానమంత్రి, చైనా మన భూభాగంలోకి చొరబడలేదంటూ క్లీన్ చిట్ ఇచ్చారని ఆరోపించారు. జవాబుదారీతనం నుంచి తప్పించుకోవడానికి మోదీ ప్రభుత్వం ఎలాంటి పరిస్థితినైనా సృష్టించగలదని జైరామ్ రమేశ్ మండిపడ్డారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు చైనా బహిరంగ మద్దతు ప్రకటించినప్పటికీ మోదీ నుంచి ఎటువంటి స్పందన లేదని ఆరోపించారు. చైనా మన భూభాగాన్ని ఆక్రమించిందని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన కొన్ని గంటల తర్వాత జైరామ్ రమేశ్ ఈ వ్యాఖ్యలు చేశారు.

## హైదరాబాద్‌లో కుండపోత వర్షం..

## జలదిగ్బంధంలో కీలక ప్రాంతాలు..

స్కూల్లోనే చిక్కుకుపోయారు. కుండపోత వర్షం కారణంగా నగరాల్లోని పలురోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. తెలుగు తల్లి ఫ్లైఓవర్, నారాయణగూడ ఫ్లైఓవర్ పై కిలోమీటర్ల మేర నిలిచిపోయిన వాహనాలు నిలిచిపోయాయి. మ్యాన్ హెూల్స్ ప్రమాదకర రీతిలో పొంగిపొర్లుతున్నాయి. హిమాయత్ నగర్–నారాయణగూడ మార్గంలోనూ వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పలు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో జీహెచ్‌ఎంసీ టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. కాగా, నారాయణగూడ, హిమాయత్ నగర్, సోమాజిగూడ, పంజాగుట్ట, ఖైరతాబాద్ సహా అనేక లోతట్టు ప్రాంతాలకు సహాయక చర్యల కోసం హైడ్రా ప్రత్యేక బృందాలను పంపింది. అలాగే హైడ్రా టీమ్స్ బోట్లనూ సిద్ధం చేస్తున్నాయి. జీహెచ్‌ఎంసీ 350 మాన్సూన్ టీమ్స్ రంగంలోకి దించింది. లోతట్టు ప్రాంతాల్లో యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టింది. అధికారులంతా ఫీల్డ్‌లోకి రావాలంటూ ఇప్పటికే జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.

## మందు బాబులకు గుడ్ న్యూస్

ఒళ్లు గుల్లా కాకుండా చూడాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ క్రమంలో బార్లలో కూడా గీత కార్మిక వర్గాలకు 10 శాతం షాపులు కేటాయించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు.

### ప్రభుత్వ వైద్యులకు రిజర్వేషన్లు..

ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. పీజీ వైద్య విద్య ప్రవేశాల్లో ప్రభుత్వ వైద్యులకు రిజర్వేషన్లను ఖరారు చేశారు. 7 క్లినికల్ సబ్జెక్టుల్లో 15 శాతం, నాన్ క్లినికల్ సబ్జెక్టుల్లో 30 శాతం రిజర్వేషన్ వారికి కల్పించాలని నిర్ణయించారు. అయితే స్పెషలిస్టుల అవసరాలతోపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుల ఆకాంక్షల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ రిజర్వేషన్లు కల్పించాలంటూ వైద్యారోగ్య శాఖ ప్రతిపాదనపై సీఎం చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారు.

## తప్పు మొత్తం కేసీఆర్ దే.. :మంత్రి ఉత్తమ్

మంత్రి ఉత్తమ్ గుర్తు చేశారు. రూ.38వేల కోట్లతో తుమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్ట్ చేపట్టాల్సి ఉందన్నారు. కానీ బీఆర్ఎస అధికారంలోకి వచ్చి స్థలాన్ని మార్చిందన్నారు. 16 లక్షల ఎకరాలకు నీరు ఇచ్చేలా డిజైన్ చేశారని పేర్కొన్నారు. కానీ కేసీఆర్ సీఎం అయ్యాక ఇష్టానుసారం డిజైన్లు మార్చేశారని మండిపడ్డారు. మేడిగడ్డ డిజైన్, నిర్మాణం అన్నీ కేసీఆరే చేశారని స్పష్టం చేశారు. అప్పుడు సీఎం, నీటిపారుదల మంత్రి రెండు ఆయనే అని తెలిపారు. 2016లో కాళేశ్వరం అగ్రిమెంట్ జరిగిందని, 2019లో పనులు ప్రారంభమయ్యాయని మంత్రి ఉత్తమ్ కుమార్ చెప్పుకొచ్చారు. 2023 అక్టోబర్‌లో మేడిగడ్డ కుంగిపోయిందన్నారు.

### విచారణలో ఏం ఉంది..

రాజకీయాల అంశాలతో సంబంధం లేకుండా పీసీ ఘోష్ కమిషన్ వేశామని మంత్రి ఉత్తమ్ కుమార్ తెలిపారు. కమిషన్ 605 పేజీలతో కూడిన రిపోర్ట్‌ను ప్రభుత్వానికి ఇచ్చిందని చెప్పారు. రిపోర్ట్ అధ్యయనానికి ముగ్గురు అధికారులతో కమిటీ వేసినట్లు పేర్కొన్నారు. నివేదికను 25 పేజీలకు కుదించి కమిటీ క్లుప్తంగా అందించిందన్నారు. మేడిగడ్డ బ్యారేజీలో అనేక లోపాలున్నాయని %చీణూూ% కూడా చెప్పిందని స్పష్టం చేశారు. డిజైన్, నిర్మాణం, నిర్వహణలో లోపాలున్నాయని స్పష్టం చేసిందని అన్నారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై కేబినెట్‌లో చర్చించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

## మహా మృత్యుకాల హెచ్చరిక!



ఉష్ణమండల అడవులను కాపాడుకోగలిగితేనే కర్బన ఉద్గారాలను తగ్గించి వాతావరణాన్ని రక్షించుకోగలుగుతామని తాజా అధ్యయనం ఒకటి స్పష్టీకరిస్తోంది. పర్యావరణ మార్పులకు కారణమవుతున్న మానవ చర్యలపై అది ఆందోళన వ్యక్తంచేస్తోంది. దాన్ని పట్టించుకోకపోతే నష్టపోయేది మనమే!భూమిపై 53.88 కోట్ల సంవత్సరాల క్రితం మొదలైన పేలియోజోయిక్ యుగంలో చివరి అంకమైన పెర్మియన్ దశ 29.89 కోట్ల సంవత్సరాల నుంచి 25.19 కోట్ల సంవత్సరాల మధ్య నడిచింది. పెర్మియన్ దశలోనే భూమిపై పాంజియా అనే మహా ఖండం ఏర్పడింది. పెర్మియన్ దశ తరవాత 25.2 కోట్ల ఏళ్ల నుంచి 24.7 కోట్ల ఏళ్ల వరకు తొలి ట్రయాసిక్ దశ నడిచింది. పెర్మియన్- తొలి ట్రయాసిక్ దశల మధ్య భూమిపై వాతావరణ ఉత్పాతం సంభవించింది. ఇంతవరకు భూమిపై అయిదుసార్లు జీవజాతులు అంతమైపోగా, వాటిలో ఒకటి ఈ కాలంలోనే సంభవించింది. పెర్మియన్- తొలి ట్రయాసిక్ దశల మధ్య భూమిపై 80శాతం జీవరాశులు అంతరించి పోయాయి. దీన్నే మహా మృత్యుకాలంగా పరిగణిస్తారు.

అంతుచిక్కని రహస్యం

మహా మృత్యుకాలంలో అతి శీతల సైబీరియాలో అగ్ని పర్వతాల మహా విస్ఫోటనాలు సంభవించాయి. వాతావరణంలోకి కనీవినీ ఎరుగనంత కర్బన ఉద్గారాలు విడుదలయ్యాయి. అవే మహా విలయానికి మూలకారణాలయ్యాయి. సైబీరియాలో భూమి కేంద్రక పెంకు (క్రస్ట్) గుండా మాంటిల్ శిలా ద్రవం ఉవ్వెత్తున విరజిమ్మడం వల్ల వాతావరణంలోకి భారీ పరిమాణంలో కర్బన ఉద్గారాలు చొచ్చుకొచ్చాయి. పెర్మియన్-ట్రయాసిక్ కర్బన ఉద్గారాల వల్ల 80శాతం భూ, జల జీవజాతులు అంతరించిపోయాయి. కార్బన్ డయాక్సైడ్, నీటి ఆవిరి, సల్ఫర్ డయాక్సైడ్‌లతో నిండిన ఉద్గారాలివి. సల్ఫర్ డయాక్సైడ్ కర్బన ఉద్గారం కాకపోయినా అది నీటి ఆవిరితో కలిసినప్పుడు ఆమ్ల వర్షం కురవడమే కాదు, తీవ్ర వాయు కాలుష్యమూ ఏర్పడుతుంది. సల్ఫర్ డయాక్సైడ్ వాతావరణంలో సృష్టించే ఏరోసాల్స్ వల్ల వాతావరణంలో వేడి పెరిగిపోతుంది. అగ్నిపర్వతాలు విరజిమ్మే వాయువులలో మీథేన్ కూడా ఉండి భూఉష్ణోగ్రతను పెంచేస్తుంది. పెరిగిపోయిన కర్బన ఉద్గారాలు, వాయు, సముద్ర కాలుష్యాలు కలిసి సముద్రాలను విపరీతంగా వేడెక్కించాయి. ఈ మహెూగ్ర ఉష్ణ పరిస్థితులు ఏకంగా 50 లక్షల సంవత్సరాలపాటు కొనసాగి భూమిని కొలిమిలా మార్చేశాయి. దీనికి కారణమేమిటో శాస్త్రజ్ఞులకు ఇప్పటికీ అంతుచిక్కలేదు. కార్బన్ డయాక్సైడ్ కలిసిన వర్షపు నీరు కొంత ఆమ్లత్వాన్ని

# రాష్ట్ర స్థూల ఉత్పత్తిపై సీఎం చంద్రబాబు సమీక్ష

మొదటి పేజి తరువాయి

పర్యావరణానికి హాని కలగకుండా, టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించుకుంటూ పాలన సాగించాలి. ఈ నాలుగు సూత్రాలను సమన్వయం చేసుకుంటూ పనిచేస్తే అద్భుతమైన ఫలితాలు వస్తాయి'' అని పేర్కొన్నారు.

### ఆగస్టు 15 నుంచి 700 సేవలు ఆన్‌లైన్

రానున్న ఆగస్టు 15వ తేదీ నుంచి 700 రకాల ప్రభుత్వ సేవలను ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకురావాలని సీఎం అధికారులను ఆదేశించారు. పాలనలో పారదర్శకత, వేగాన్ని పెంచేందుకు టెక్నాలజీని గరిష్ఠంగా వాడుకోవాలని సూచించారు. 2029 నాటికి రాష్ట్ర తలసరి ఆదాయాన్ని రూ. 5.42 లక్షలకు చేర్చాలని లక్ష్యంగా నిర్దేశించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఇది రూ. 3,47,871గా ఉండాలని స్పష్టం చేశారు.

### ప్రతి శాఖకు పనితీరు ఇండికేటర్లు

ప్రతి ప్రభుత్వ విభాగం తమ పనితీరును కొలిచేందుకు నిర్దిష్ట ఇండికేటర్లను ఏర్పాటు చేసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. నీతి




ఆయోగ్ తరహాలో రాష్ట్ర ప్రణాళికా విభాగం అన్ని శాఖలను ముందుకు నడిపించాలన్నారు. “రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెరిగితేనే ప్రజలకు సంక్షేమం, అభివృద్ధిని అందించగలం. వ్యవసాయం, మైనింగ్ వంటి రంగాల్లో ఉత్పత్తులకు విలువ జోడింపుపై (వాల్యూ ఎడిషన్) దృష్టి సారించాలి” అని ఆయన సూచించారు. ప్రస్తుతం ఉద్యానవన పంటల ద్వారా రూ. 1,26,098 కోట్లు, ఆక్వా ద్వారా రూ. 1.12 లక్షల కోట్ల జీవీఏ వస్తున్నట్లు అధికారులు సీఎంకు వివరించారు.

### మనకు మనమే తెలివైన వాళ్లమని అనుకుంటే ఎలా?

“కేవలం 60 లక్షల జనాభా, పరిమితమైన వనరులతో సింగపూర్ దేశం అంతర్జాతీయంగా విజయాలు సాధిస్తోంది. భారత్ లో 140 కోట్లకు పైగా జనాభా, అపారమైన వనరులతో చాలా విజయాలు సాధించే అవకాశం ఉంది. బయటి ప్రపంచం చూడకుండా మనకు మనమే తెలివైన వాళ్లని భావించుకోవడం సరికాదు. ఆర్టీజీఎస్ ద్వారా వచ్చే సమాచారాన్ని క్రోడీకరిస్తే అది అతిపెద్ద సంపద అవుతుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఆ సమాచారాన్ని విశ్లేషించి వినియోగించుకుని ప్రభుత్వ శాఖల సామర్థ్యాన్ని పెంచుకునే అవకాశముంది. అలాగే ప్రతీ త్రైమాసికానికీ సాధిస్తున్న పురోగతిపై ప్రభుత్వ శాఖలు సమీక్షించుకోవాలి” అని సీఎం చంద్రబాబు సూచించారు. కుటుంబాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని వారి ఆర్థిక, ఆరోగ్య వివరాలను నమోదు చేయాలని, ప్రభుత్వ పథకాలతో పాటు వారి ఆదాయం పెరిగేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమీక్షలో మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కవితకు షాక్ ఇచ్చి కోర్టు

మొదటి పేజి తరువాయి

ఈ నిరాహార దీక్షకు కోర్టు అనుమతి నిరాకరించిందని చెప్పారు. దీంతో తాను చేపట్టిన ఈ దీక్షను విరమిస్తున్నట్లు తెలిపారు. కోర్టులను ధిక్కరించే పరిస్థితి లేదని పేర్కొన్నారు. కోర్టుల పట్ల తనకు గౌరవం ఉందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పులు ఎత్తి చూపుతూ.. బీసీల తరపున పోరాటం చేస్తున్నామని చెప్పారు. మేము ఒక్క అడుగు వెనక్కి వేస్తే.. 10 అడుగులు ముందుకు వేస్తామని కవిత చెప్పారు. కోర్టు తీర్పును గౌరవించి ఈ దీక్షను ఇంతటితో ముగిస్తున్నామన్నారు. ఈ పోరాటం ఆగదని.. అనేక రూపాల్లో చేస్తామని ఈ సందర్భంగా ఆమె ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ధర్నాలతో సాధించేది ఏం లేదన్నారు. మీరు రాష్ట్రపతి వద్దకు వెళ్లండంటూ తెలంగాణ ప్రభుత్వంలోని పెద్దలకు ఆమె సూచించారు. రాష్ట్ర గవర్నర్‌పై సుప్రీంకోర్టులో కేసు వేయండంటూ అధికార పార్టీ నేతలకు హితవు పలికారు. ఢిల్లీలో టైమ్ పాస్ ధర్నాలు చేస్తే తెలంగాణ బీసీ బిడ్డలు ఊరుకోరని హెచ్చరించారు. ఈ దీక్ష విరమించినా.. మళ్లీ సమాలోచనలు చేసి మరో రూపంలో



పోరాటం చేస్తామని వెల్లడించింది. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కేటాయించకుండా ఎన్నికలకు వెళ్తే వాటిని ఎలా ఆపాలో తనకు తెలుసునన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కచ్చితంగా వస్తాయనే నమ్మకం తనకు ఉందని ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణలో సెప్టెంబర్ 30వ తేదీ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని గతంలో హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని రేవంత్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ బిల్లును అసెంబ్లీలో ఆమోదించి.. గవర్నర్ వద్దకు పంపారు. ఈ బిల్లు ఆమోదానికి ఎటువంటి అడ్డంకులు ఎదురు కాకుండా.. సీనియర్ న్యాయవాదుల సలహాను సైతం ఆయన స్వీకరించారు. అనంతరం కేంద్ర హెూం మంత్రిత్వ శాఖకు ఈ బిల్లును పంపారు. అయితే ఈ బిల్లు ఆమోదం కోసం దేశ రాజధాని న్యూఢిల్లీలో ఆగస్ట్ 5వ తేదీన ధర్నా చేసేందుకు కాంగ్రెస్ పార్టీ రంగం సిద్ధం చేసింది. మరోవైపు ఈ బిల్లును ఆమోదించాలంటూ కేంద్రాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఆ క్రమంలో హైదరాబాద్‌లోని ధర్నా చౌక్ వద్ద సోమవారం 72 గంటల దీక్షను తన అనుచరులతో కవిత చేపట్టారు. అయితే ఈ దీక్షకు హైకోర్టు అనుమతి ఇవ్వలేదు. దీంతో ఆమె తన దీక్షను విరమించారు.

## విశాఖలో రైల్వే జోన్‌కి అడుగులు - డెక్ భవనంలో కార్యాలయం

మొదటి పేజి తరువాయి

రెండు అంతస్తుల్లో ఏర్పాటు: ప్రస్తుతం ముడసర్లోవ ప్రాంతంలో జీఎం కార్యాలయం శాశ్వత భవనాల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అది పూర్తయ్యేలోపు ‘డెక్’ భవనం నుంచి సేవలు అందించనున్నారు. ఇందులో మొదట ఒక ఫ్లోర్‌ను పరిశీలించగా సరిపోదని భావించిన అధికారులు 2 ఫ్లోర్లను తీసుకోవాలని నిర్ణయించారు. దాదాపు 41,000 చదరపు అడుగుల స్థలాన్ని ఉపయోగించుకోనున్నారు. ఇందులోనే సుమారు 450 కార్లు, 600 ద్విచక్ర వాహనాలను నిలిపేలా పార్కింగ్ స్థలం ఉండడంతో ఈ భవనానికే ప్రాధాన్యమిచ్చారు. హెచ్‌వోడీల కార్యాలయాలు ఇక్కడే: జీఎం కార్యాలయంతో పాటు అనుబంధంగా 15 మంది ప్రిన్సిపల్ హెచ్‌వోడీల కార్యాలయాలు కూడా అక్కడే రానున్నాయి. ఇప్పటికే దక్షిణ కోస్తా జోన్ ప్రిన్సిపల్ చీఫ్ మెకానికల్ ఇంజినీర్ (పీసీఎంఈ)గా అమిత్‌గుప్తాను నియమిస్తూ రైల్వేబోర్డు ఉత్తర్వులు ఇచ్చింది. కొద్ది రోజుల్లోనే టెలికాం, సివిల్, కమ్యూనికేషన్ ఇతర విభాగాల ప్రిన్సిపల్ హెచ్‌వోడీల నియామకం చేపట్టనుంది. వీరికి అదనంగా మరో 30



మంది అధికారులు, 1000 మంది ఉద్యోగులు ఇందులో కార్యకలాపాలు చేపట్టనున్నారు. గతంలో భువనేశ్వర్ కేంద్రంగా ఏర్పడిన తూర్పు కోస్తా జోన్ పూర్తి స్థాయి కార్యకలాపాలు ప్రారంభించడానికి ముందు 2 ఏళ్లపాటు తాత్కాలిక భవనంలోనే సాగింది. ఆ తర్వాత శాశ్వత భవనంలోకి తరలింది. అదే తరహాలో దక్షిణ కోస్తా జోన్ కార్యకలాపాలు కూడా తాత్కాలిక భవనంలో కొనసాగేలా చర్యలు తీసుకుంటున్నారు. ముందుగా ఉద్యోగుల సర్దుబాటు, ఆస్తుల పంపకాలు చేపట్టాలి. ఆ తర్వాత పూర్తిస్థాయిలో జోన్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయి. క్షేత్రస్థాయి సిబ్బంది మారే అవకాశం: సవరించిన రైల్వేజోన్ డీపీఆర్‌కు రైల్వేబోర్డు ఇటీవల ఆంగీకారం తెలిపింది. అందులో కొత్తగా జీఎం పోస్టుకు తప్ప ఇతర పోస్టులపై స్పష్టత ఇవ్వలేదు. అయితే కొత్త జోన్ ప్రధాన కేంద్రం, విశాఖ డివిజన్‌కు సంబంధించిన సిబ్బంది కోసం చేసిన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. ఆయా సెక్షన్లలో ఎక్కడ పని చేస్తున్న అధికారులు, సిబ్బంది అక్కడే అన్న విధానంలో కేటాయించారు. కాని క్షేత్రస్థాయి సిబ్బందిని మార్చే అవకాశం ఉంది. అధికారుల కోసం నివాసాలను అద్దెకు తీసుకోవాలనే ప్రతిపాదనపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

## ట్రంప్? సుంకాల దెబ్బతో ఆక్వా రంగం కుదేలు - నష్టాల్లో రొయ్య రైతులు

ధర రూ.260 నుంచి రూ.210కి పడిపోయింది. సుంకాల అమలు వాయిదా వేసినా ధర వేగంగా పెరగలేదు. ఆగస్టు నాటికి రూ.255కి చేరింది. అంటే దాదాపు పాత ధరలు రావడానికి మూడు నెలలు పట్టింది. ఏడు నుంచి సుంకాలు అమల్లోకి వస్తాయనే తాజా ప్రకటనతో కిలో రొయ్యల ధర రూ.40 వరకు పడిపోయింది. మినహాయింపు కోరతాం : సుంకాల నుంచి రొయ్య ఉత్పత్తులకు మినహాయింపు ఇవ్వకపోతే ఆక్వా రంగానికి మనుగడ ఉండదు. దీనిపై ఆక్వా రైతుల సంఘాల తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి పరిస్థితి వివరిస్తామని ఉమ్మడి జిల్లాల రొయ్యల రైతు సంఘం అధ్యక్షుడు నంబూరి గజపతిరాజు స్పష్టం చేశారు.

### మరోసారి ఆక్వా రంగానికి ట్రంప్? ‘పోటు’- యాంటీ డంపింగ్ డ్యూటీ ఎంతంటే?


నెల్లూరు జిల్లాలోని ఇందుకూరుపేట, ముత్తుకూరు, తోటపల్లి



గూడూరు, వెంకటాచలం, మనుబోలు, విడవలూరు, అల్లూరు, కోవూరు రూరల్ తదితర మండలాల పరిధిలో 40వేల ఎకరాల్లో రొయ్యల సాగు జరుగుతోంది. ఫిబ్రవరితో ప్రారంభమయ్యే సీజన్‌లో 80 శాతం విస్తీర్ణంలో వనామీ, 20శాతం టైగర్ రొయ్యలు సాగు చేస్తున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. ఉత్పత్తిలో 50 శాతానికిపైగా అమెరికాకు ఎగుమతి అవుతుంటాయి. ఏప్రిల్‌లో తొలిసారి అమెరికా 26 శాతం సుంకాలు విధించిన సమయంలో మార్కెట్‌లో ధరలు కుప్పకూలడంతో రైతులు రూ. లక్షల్లో నష్టపోయారు. ఆ సమయంలో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని కనీస ధర రూ. 220గా నిర్ణయించింది. అనంతరం సుంకాల పెంపును మూడు నెలలు వాయిదా వేశారు. పది శాతమే వసూలు చేస్తామని ప్రకటించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. తద్వారా వనామీ వంద కౌంట్ ధర తిరిగి రూ. 230కి చేరింది. తిరిగి ఇప్పుడు : కొత్త పంట రావడంతో జూన్‌లో ధరలు తగ్గినా జులై మొదటి వారం నుంచి పెరుగుతూ రూ. 270 పలికింది. ట్రంప్ మళ్లీ సుంకాల భారం మోపడంతో కొన్ని గంటల్లో వనామీ వంద కౌంట్ ధర రూ. 230కి తగ్గింది. 25 శాతం సుంకాలతో పాటు జరిమానా విధించడంతో తమపై కిలోకు రూ. 40కి పైగా భారం పడుతోందని వ్యాపారులు, ఎగుమతిదారులు ధర తగ్గించేశారు. తగ్గిన ధరల ప్రకారం ఎకరాకు రూ. 40వేల చొప్పున ఆదాయం కోల్పోతామని రైతులు గత నెలలో ఆవేదన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.

# ప్రాణాలకు తెగించి...

అది ఇంగ్లాండ్‌లోని ప్రముఖ వైద్యకళాశాల విద్యార్థుల గ్రాడ్యుయేషన్ సెరెమనీ. ప్రధానమంత్రి ముఖ్యఅతిథిగా వచ్చారు. కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఓ సీనియర్ సర్జన్, ప్రొఫెసర్ తన స్వానుభవాన్ని ఇలా పంచుకున్నారు... ‘నేను డాక్టరుగా ప్రాక్టీస్ ప్రారంభించిన తొలిరోజులవి. ఓ అర్ధరాత్రి మా ఇంటి తలుపులను ఎవరో తడుతున్న చప్పుడైంది. ఉలిక్కిపడి లేచి బయటికి వెళ్లేసరికి గుమ్మం ముందు కన్నీళ్లతో నడివయసు మహిళ. ఎవరని అడిగేలోపే “అయ్యా! నా కొడుకు చావుబతుకుల్లో ఉన్నాడు. వచ్చి కాపాడండి” అని ఏడుస్తోంది. ఆ తల్లి కన్నీళ్లని చూసి మనసు కదిలిపోయి వెంటనే బయల్దేరాను. బయటచూస్తే ఉరుములు మెరుపులతో కుండపోత వర్షమూ చలీ... దారంతా చీకటి. అయినా ఆమెను అనుసరించాను. ఎంతో కష్టపడి ఎట్టకేలకు వాళ్ల ఇంటికి చేరుకున్నాం. కొన్నాళ్ల క్రితమే తండ్రిని కోల్పోయిన ఆ బాలుడు తీవ్ర అస్వస్థతతో వణికిపోతున్నాడు. పరీక్షించి మందులు ఇచ్చాను. కొద్దిగా కోలుకున్నాక, ప్రాణాపాయం లేదని భరోసా ఇచ్చి బయల్దేరుతున్నాను. ఇంతలో ఆ తల్లి కృతజ్ఞతలు చెబుతూ నా చేతిలో కొంత డబ్బు పెట్టింది. వాళ్ల పరిస్థితి కళ్లారా చూశాక, డబ్బులు తీసుకోబుద్ధి కాలేదు. తరవాత తీసుకుంటానని చెప్పి తిరిగిచ్చేశాను. ఆ అబ్బాయి కోలుకునేవరకూ వెళ్లి చూసేవాణ్ని. వృత్తిజీవితంలో నాకది మరచిపోలేని అనుభవం. ప్రజలు దైవంతో సమానంగా గౌరవించే వృత్తి మనది’ అంటూ ఉద్వేగంగా ప్రసంగాన్ని ముగించారు. వెంటనే వేదికపై ఉన్న ప్రధాని లాయిడ్ జార్జ్ లేచి ఆ ప్రొఫెసర్ చేతులను ముద్దు పెట్టుకున్నారు. ‘నా బాల్యంలోనూ ఇలాంటి ఘటనే జరిగింది. తీవ్రమైన జ్వరంతో బాధపడుతున్న నన్ను ఒక వైద్యుడు ఇంటికొచ్చి చూసేవారు. ఆయనకు సరిగ్గా కృతజ్ఞతలు చెప్పుకోలేకపోయానని అమ్మ బాధపడేది. మీరు కాపాడింది నన్నే అనుకోండి’ అన్నారు. ప్రధాన మంత్రిగా లాయిడ్ జార్జ్ ఒక ప్రసంగంలో చెప్పిన స్వానుభవాన్ని ఆధారంగా చేసుకుని అల్లిన కథ ఇది. వైద్య విద్యార్థుల్లో సేవాభావం పెంచడానికి, ప్రతిఫలాపేక్ష లేకుండా పనిచేయాలని చెప్పడానికి, వైద్యవృత్తి గొప్పదనాన్ని తెలియజేయడానికి దీన్ని తరచూ చెబుతుంటారు. దాదాపు వందేళ్ల క్రితం దాకా ప్రపంచ దేశాలన్నిట్లోనూ వైద్యులు రోగుల ఇళ్లకు వెళ్లడం మామూలే. ప్రధాన నగరాల్లో తప్ప ఆస్పత్రులు అందుబాటులో ఉండేవి




కావు. అలాగే రవాణా సాధనాలూ అంతగా అభివృద్ధి చెందలేదు. దాంతో వైద్యులే రోగుల ఇళ్లకు వెళ్లాల్సి వచ్చేది. మానవత్వం మూర్తీభవించిన మంచి వైద్యులు ఎందరో ప్రతికూల వాతావరణాన్ని సైతం లెక్కచేయకుండా ప్రాణాలకు తెగించి వెళ్లి రోగుల ప్రాణాలను కాపాడేవారు. ముఖ్యంగా ప్రమాదాలు జరిగినప్పుడు, ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు, అంటువ్యాధులు ప్రబలినప్పుడు వారు చేసిన సేవలు వెలకట్టలేనివి. అలాంటి ఎందరో అజ్ఞాత వైద్యుల దయార్ద్ర హృదయాలకు ప్రతీకగా, నేటి విద్యార్థులకు ప్రేరణగా ఈ కథ ఎంతో ప్రాచుర్యం పొందింది.

# సంపాదకీయం

## తెరవని తలుపుల వెనుక దాగిన చీకట్లు


తెలుగు నవల వెలువడిన తొలి రోజుల్లో నవలాకారులు పాత్రల బాహ్య సంఘర్షణకు ఇచ్చిన ప్రాధాన్యతను అంతరంగ సంఘర్షణకు ఇచ్చేవారు కాదు. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత తెలుగు నవలాసాహిత్యంపై పడిన ముఖ్యమైన ప్రభావాల్లో మనో విశ్లేషణవాదం, అస్తిత్వవాద సిద్ధాంతం ముఖ్యమైనవి. ఫ్రాయిడ్ సిద్ధాంతాలు, ముఖ్యంగా అచేతన మనస్సు రిప్రెషన్ ఒడిపస్ కాంప్లెక్స్ వంటి భావనలు, తెలుగు సాహిత్యంలో కొంతమంది రచయితల రచనల్లో స్పష్టంగా లేదా అంతర్లీనంగా కనిపిస్తాయి. ఫ్రాయిడ్ మనోవిశ్లేషణవాద దృక్పథంతో రచనలో మనోవిశ్లేషణ చేసిన నవలాకారుల్లో త్రిపురనేని గోపీచంద్ ప్రముఖులు. ఆయన రాసిన 'అసమర్థుని జీవయాత్ర', 'మెరుపుల మరకలు', 'పిల్ల తెమ్మెర', 'గడియ పడని తలుపులు' మొదలైన నవలల్లో మనస్తత్వ విశ్లేషణ ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. బుచ్చిబాబు 'చివరకు మిగిలేది' నవల, వడ్డెర చండీదాస్ 'హిమజ్వాల', ఆర్.ఎస్.ఎస్. సుదర్శనం 'సంసార వృక్షం', శీలా వీర్రాజు 'మైనా', భాస్కరభట్ల కృష్ణారావు 'వెల్లువలో పూచిక పుల్లలు', కోడూరు రామమూర్తి 'నీటిలో నీడలు'... మొదలైన నవలలు ఈ కోవలోనివే. చలం రచనలు ముఖ్యంగా 'మైదానం', 'సావిత్రి' వంటివి లైంగిక సంఘర్షణలు, సామాజిక నిషేధాలు, వ్యక్తిగత స్వేచ్ఛ కోసం పోరాటాన్ని చిత్రీకరించాయి. విశ్వనాథ సత్యనారాయణ 'ఏకవీర' నవలలో కూడా ఈ సిద్ధాంతానికు సంబంధించిన అవగాహన కనపడుతుంది. ఇటీవల తెలుగులో వచ్చిన నవలల్లో మనస్తత్వ విశ్లేషణ గురించి ప్రస్తావించేటప్పుడు కాశీభట్ల వేణుగోపాల్ రాసిన 'నేను చీకటి', 'తపన' మొదలైన అన్ని నవలల గురించీ పేర్కొనాలి. ఈ నవలల్లో పాత్రల అంతరంగ సంఘర్షణలను ఆవిష్కరించడం కోసం కాశీభట్ల వేణుగోపాల్ చైతన్యస్రవంతి విధానాన్ని విస్తృతంగా ఉపయోగించారు. 'నేను చీకటి' నవల ఒక మనో వైజ్ఞానిక నవల చేసే పనే గాక సామాజిక స్పృహతో రాసిన నవల చేసే పనిని కూడా సమర్థవంతంగా నిర్వహిస్తుంది. మనిషి మనసులోని చీకటికోణాల ఆవిష్కరణకు చైతన్య స్రవంతి శైలి ఉపయోగపడుతుందని భావించి తాను ఆ శైలిని ఉపయోగిస్తున్నట్లు కాశీభట్ల చెప్పుకొన్నారు. ఆయన 'తెరవని తలుపులు' నవల మనసులోని సంఘర్షణను, తెలియని భయాలను, అణచివేయబడిన ఆలోచనలను, సామాజిక ఒత్తిడుల మధ్య సంఘర్షణలను చిత్రీకరిస్తుంది. 'తెరవని తలుపులు' శీర్షికే మనసులో బంధించబడిన భావాలను, తెరవడానికి ధైర్యం లేని రహస్యాలను సూచిస్తుంది. ఈ నవలలో చైతన్య స్రవంతి శైలి విరివిగా కనిపిస్తుంది. ఈ వాక్యాలను ఒకసారి పరిశీలించండి: "ఫాంటేన్వెడ్... ర్యాండ్... వియ్దులవింగ్... లివింగ్... జీవితం... తంత్రం.. కుతంత్రం... మంత్రం... పుష్పమంత్రం... మంత్ర పుష్పం... పుష్పం? శష్పం... సుసరభేత్... కామ నిలయా ఘూటరోమాటవీ సముత్పాటనా పరిపాటికై పాటల గంధులు దీనిని పాటింతురు...". ఫణిహారం వల్లభాచార్య ఈ నవలను మనస్తత్వశాస్త్రంతో ఎంతగానో విశ్లేషించవచ్చనీ, అస్తిత్వవాదంతో దీని లోతులకు ఈదుకుంటూ వెళ్ళవచ్చనీ, అయాన్ రాండ్ 'ద వర్చ్యూ ఆఫ్ సెల్ఫిష్‌నెస్' పుస్తకం మొత్తాన్నీ దీనికి అన్వయించవచ్చనీ అంటారు. కాశీభట్ల వేణుగోపాల్ 'తెరవని తలుపులు' నవలను సిగ్మండ్ ఫ్రాయిడ్ సిద్ధాంతం, ఎరిక్సన్ మనోసాంఘిక విశ్లేషణ సిద్ధాంతాలను పరిగణనలోకి తీసుకొని విశ్లేషించవచ్చు. ఈ నవలలలోని కథానాయకుడు ఆధునిక జీవితం అందించిన సౌఖ్యాలు పొందిన బ్రాహ్మణుడు, తాగుబోతు, చైన్ స్మోకర్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్. అతడి భార్య లెక్చరర్. కొడుకు అమెరికాలో చదువుకోవాలి అనుకొంటూ ఉంటాడు. ఆర్థికంగా స్థిరంగా ఉన్న ప్పటికీ కథానాయకుడి మానసిక జీవితం ఒంటరితనంతో, అస్తిత్వ శూన్యతతో నిండి ఉంది. స్మోకింగ్ వల్ల కాళ్ళు కోల్పోయే స్థితిలో, ఆపరేషన్‌కు ముందు నిద్రమాత్రలతో జీవితాన్ని ముగిస్తాడు. ఫ్రాయిడ్ నిర్వచించిన 'ఇడ్', 'ఈగో', 'సూపర్%-%ఈగో' భావనలను ఈ కథకు అన్వయించవచ్చు. నవలలోని కథానాయకుడి పాత్రలోని 'ఇడ్' సమాజం ఆమోదించని, అసంగతమైన కోరికలను జనింపజేస్తుంది. ఉదాహరణకు కథానాయకుడు తన కుటుంబ సభ్యుల గురించి ఇలా అనుకొంటాడు: "నేను విడిపోతే వీళ్ళకు దారి సుగమం అవుతుంది. అట్లా కావడం నాకు ఇష్టం లేదు. కలిసుండాలి. వాళ్ళని హింసించాలి. వాళ్ళు సుఖాలు అనుకొంటున్నవాటికి నేను అడ్డం పడాలి". తన కుటుంబం పట్ల అతని ఈ భావనలను సమాజం హర్షించదు. సమాజ ఆమోదం లేని ఇలాంటి అనేక ఆలోచనలు కథానాయకుడి మస్తిష్కంలోకి వస్తూంటాయి. అతని పాత్ర అంతరంగాన్ని 'ఇడ్' ఎంత డామినేట్ చేసినప్పటికీ కొన్ని విషయాల్లో 'ఈగో' ప్రభావంచేత అతడి ప్రవర్తన సమాజ ఆమోదయోగ్యంగా మారుతుంది. ఉదాహరణకు ఒకచోట కథానాయకుడు "ఆ పెద్దావిడ సంభాషణ ఎక్కడికి దారితీస్తుందో నాకు తెలుసు. మీ ముందు ఆమెను తిట్టలేను కదా... అందుకే... ఏం చెయ్యమంటావు నన్ను చెప్పు?" అంటాడు. తిట్టాలని ఉన్నా పెద్దావిడను అందరిముందు తిట్టడం తప్పు అనే ఆలోచనకు ఫ్రాయిడ్ ప్రకారం మనిషిలో ఉన్న ఈగో కారణం. ఇక ఆదర్శవంతమైన ప్రవర్తనకు కారణం 'సూపర్ ఈగో'.

# యాభై ఏళ్ల షోలే




థియేటర్‌లోని ప్రేక్షకులు సీటు కిందకు తల ఒంచి అటూ ఇటూ వెతికారు... కాయిన్ ఇక్కడెక్కడైనా పడిందా అని. 'షోలే' క్లయిమాక్స్‌లో అమితాబ్ మరణించాక అతని చేతిలోని కాయిన్ చూసి ధర్మేంద్ర షాక్ అవుతాడు. ఆ కాయిన్ కు రెండు వైపులా 'హెడ్స్' ఉంటుంది. ఇంతకాలం తన ప్రాణమిత్రుడు దొంగటాస్ వేసి మోసం చేశాడని, ఇవాళ అదే టాస్‌తో తనను కాపాడితాను మరణించాడని గ్రహించి, ఆగ్రహంతో కాయిన్ ని విసిరి కొడతాడు. అది గల్‌గల్‌మంటూ థియేటర్‌లోనే ఎక్కడో పడుతుంది. ఒక క్షణం ప్రేక్షకులు దాని కోసం అటూఇటూ వెతుకుతారు. ఎందుకంటే అందాక వారికలాంటి అనుభూతి తెలియదు. స్టీరియోఫోనిక్ వల్ల వచ్చింది. షోలేను షోలే అభిమానులు స్టీరియోఫోనిక్ థియేటర్ వెతుక్కుంటూ నగరాలకు వెళ్లి చూశారు. 70 ఎం.ఎంలో చూశారు. స్కోప్‌లో చూశారు. 35 ఎం.ఎం.లో చూశారు. చిన్న ఊళ్లలో నిడివి కుదించి జయభాదురి ఫ్లాష్‌బ్యాక్ లేని వెర్షన్ రిలీజ్ చేస్తే అదీ చూశారు. దూరదర్శన్ లో చూశారు. కేబుల్ టీవీలో చూశారు. యూ ట్యూబ్‌లో చూశారు. ఓటిటిలో చూశారు. యాభై ఏళ్లుగా చూస్తూనే ఉన్నారు. షోలే అభిమానులది వేరే లెవల్. ఆడే సినిమాలు ఆడదగ్గ రీతిలో తీస్తే ఆడతాయి. సెట్స్ వల్ల, విఎఫ్ఎక్స్ వల్ల, భారీ బడ్జట్ వల్ల, ముహూర్తబలం వల్ల ఆడవు. ఆడదగ్గ రీతిలో కథ అనుకుని ఇవన్నీ కలిపితే ఆడొచ్చు. షోలే సినిమా తొలిషాట్ తీయడం కుదరలేదు. వాన. ముహూర్తం అప్‌సెట్ అయ్యింది. రెండోరోజు తెల్లచీర కట్టుకుని వితంతువు పాత్రలో ఉన్న జయభాదురి అమితాబ్‌కు ఇనప్పెట్టె తాళాలు ఇవ్వడం ఫస్ట్‌షాట్‌గా తీశారు. దక్షిణాది సినీచరిత్రలో నేటి వరకు వితంతువు పాత్రపై ముహూర్తం షాటు తీసిన దాఖలా లేదు. అలా తీస్తే ఫ్లాప్ అవుతుందా? అలా తీయకపోతే హిట్ ఏమైనా అయ్యిందా? తాము చేసే దుర్మార్గాలకు, దోపిడీలకు దైవబలాన్ని తోడు అడగడం కూడా షోలే తీసేసింది. గబ్బర్ సింగ్ ఒక్కనాడు కూడా కాళీమాత విగ్రహం ఎదుట ప్రమాణం చేసి దోపిడీకి బయలుదేరడు. అప్పటి వరకూ హిందీ సినిమాలలోని బందిపోట్లు అందరూ కాళీమాత బలాన్ని తోడు అడిగేవారే. సమాజం చెడ్డను భరించగలదుగానీ మరీ దారుణమైన చెడ్డను సహించలేదు. ఆ చెడ్డను పరిహరించడానికి మెరుగైన చెడ్డనైనా శరణుజొచ్చడానికి వెనుకాడదు. గబ్బర్ సింగ్ అఘాయిత్యాలు పట్టనలవి కానప్పుడు అంత చెడ్డవాణ్ణి నిర్మూలించడానికి కొంచెం చెడ్డవాళ్లను నియమిస్తారు. వీరు, జయ్ చిల్లర దొంగలే గాని వారిలో బహాదూరి ఉంది. మానవత్వం కూడా ఉంది. ఊరు వారిని ఆదరిస్తుంది. వర్తమానంలో కరడుగట్టిన నేరస్తుల శిక్షకు పోలీసులు ఎన్ కౌంటర్ అనే చెడ్డమార్గం ఎంచుకుంటే ప్రజలు ఆదరించడం ఇలాంటిదే కావచ్చు. వ్యక్తిగత ఆగ్రహాన్ని సామాజికస్థాయికి తీసుకెళ్లమని షోలే చెబుతుంది. గబ్బర్ సింగ్ వల్ల ఠాకూర్ తన కుటుంబం మొత్తాన్ని కోల్పోయాడు. గబ్బర్‌ని శిక్షించడం వ్యక్తిగతమైన కక్షే... కాని అందులో సామాజిక న్యాయం ఉంది. ఇవాళ సగటు మనిషి తన నెత్తిన పన్నులు పడుతున్నా, తన ప్రమేయం లేకుండా కుల, మత, పార్టీల జంజాటంలో పడుతున్నా, తన సంపాదనను స్కూళ్లు, హాస్పిటళ్లు బట్టలిప్పించి దోచుకుంటున్నా, చిల్లర జీతాలతో సంస్థలు గాడిద చాకిరీ చేయిస్తున్నా, న్యాయం కోసం ఏళ్లకేళు అంగలార్చాల్సి వస్తున్నా కిమ్మనడం లేదు... శాపనార్థాలు పెట్టుకోవడం తప్ప. ఎలుక శాపం పిల్లికి తగలదు. ఠాకూర్‌లా కార్యాచరణకు దిగితే, ఒకరొకరుగా కదిలి ఊరు మొత్తం గబ్బర్ అంతు చూసినట్టు సమస్య అంతు చూడొచ్చు. దురదష్టవశాత్తు జనంలో అది పూర్తిగా పోయింది. షోలేలోని మహిళలు ధీర వనితలు. గబ్బర్‌ను ధిక్కరించే బసంతి గాని, పరిస్థితులకు చలించక స్థైర్యం చూపే ఠాకూర్ కోడలుగాని 'ఊ అంటావా మావా... ఉఊ అంటావా' తరహా కాదు. షోలే కథ 'రేప్' సీన్ కు చోటివ్వలేదు. నేడులా బడ్జెట్‌లో సగాన్ని బకెట్ల బకెట్ల బ్లడ్‌కు కేటాయించే పని లేకుండా రక్తమే చూపలేదు. కొండలు, గుట్టలు, పచ్చదనం ఉన్న బెంగళూరు సమీపంలోని రామ్‌నగర్ అనే చోట షూటింగ్ చేయడం తప్ప షోలే చేసిన సర్కస్ ఏదీ లేదు. షోలే మానవ ఉద్వేగాల మేజిక్. కెమెరా, సంగీతం, మాట, పాత్ర, దర్శకత్వం... వీటిని ఎంత మేలిమి నైపుణ్యంతో వాడి ఈ మేజిక్ చేయవచ్చో చరిత్ర చెప్పుకునేలా చూపింది. 1975 ఆగస్టు 15న షోలే విడుదలైంది. ఈ ఆగస్టు 15కు యాభై ఏళ్లు. ఇప్పటికే దేశంలో చర్చలు, కార్యక్రమాలు, జ్ఞాపకాల రీవిజిట్‌లు సాగుతున్నాయి. తెలుగు అభిమానులు ఎలాగూ ఉత్సవాలు జరుపుతారు. మన పరిశ్రమ... ముఖ్యంగా సినీ రచయితలు, దర్శకులు షోలేకు ఎటువంటి స్మరణ, సత్కారం చేస్తారో చూడాలి.

# తెలుగును తెలుగులో రాయలేమా?




మాతృ భాష.. అమ్మ భాష.. మదర్ టంగ్.. ఎలా చెప్పినా, ఏ భాషలో చెప్పినా సొంత భాష ప్రాధాన్యం ఉండి తీరుతుంది. తెలంగాణ తల్లి/ తెలుగు తల్లి అనగానే భావోద్విగ్నంగా ముడిపడతాం. పడాలి కూడా. భాసించేది భాష. అంటే వెలిగేది, వెలుగును పంచేది. అంటే నిజమైనవెలుగు గురించి చెప్పాలన్నా కాంతిమంతంగా వెలిగే భాష లేకపోతే సాధ్యం కాదన్నమాట.

అందుకే మండే సూర్యుడి వెలుగును
సంకేతిస్తూ భాస్కరుడు అంటున్నాం.
మాట కూడా అంతటి సూర్యుడికి
తక్కువేమీ కాదని భాష అంటున్నాం.

మాట్లాడే భాష, రాసే భాష, మాండలిక భాష, ప్రామాణిక భాష, భాషా భేదాలు, భాషా భాగాలు, భాషా శాస్త్రం, భాషోత్పత్తి శాస్త్రం, మెదడు-భాష, భాష- ఆలోచనలు, భాష- సృజనాత్మకత, భాష- అభివృద్ధి%ఔ% ఇవన్నీ చాలా లోతైన అంశాలు. ఏ కొద్ది మందికో తప్ప ఎవరికీ పట్టవు. భారతదేశంలో మాతృభాష పరిరక్షణలో తమిళుల స్ఫూర్తి, పట్టుదల ఇంకెవరికీ అబ్బలేదు. అది వారి రక్తంలో అణువణువునా ఉన్నది. మన రక్త పరీక్షలో లేదని తేలింది. ఇంకొన్నేళ్లకు తెలుగుభాష అంతరించిపోతుందని కొందరు అనవసరంగా భయపెడతారు. ఇంత ప్రామాణికమైన లిపి, వాడుక ఉన్న తెలుగు భాష అంతరించిపోదు. ప్రఖ్యాత భాషా శాస్త్రవేత్త భద్రిరాజు కృష్ణమూర్తి లాంటివారు 50 ఏండ్ల కిందటే అంచనా వేసినట్టు కనీసం చివర క్రియాపదం ఒంటికాలి మీద అయినా తెలుగు బతికి ఉంటుంది. 'ట్రైన్ లేట్‌గా వచ్చింది. బ్యాంక్ బ్యాలెన్స్ అయిపోయింది. డోర్ ఓపెన్ కాలేదు. కార్ స్పీడ్‌గా వెళ్లింది' ఇలా మనం రోజువారీ వ్యవహారంలో అద్భుతమైన తెలుగు మాట్లాడుతున్నామనుకుంటున్న తెలుగులో ముప్పాతిక భాగం తెలుగు కాదు. 'ట్రైన్ ఈజ్ లేట్. దేర్ ఈజ్ నో బ్యాలెన్స్. డోర్ ఈజ్ నాట్ ఓపెనింగ్%ఔ%' అని మాట్లాడితే బాధపడాలి కానీ-చివర క్రియా పదంలో అయినా తెలుగుభాష వాడుతున్నందుకు అసలు మనల్ని మనమే అభినందించుకోవాలి. ముప్పాతిక భాగం భాష చచ్చి, పాతిక భాగమే బతుకుతున్నదని బాధపడటం దండుగ. ఆ మాత్రం అయినా బతికిస్తున్నాం కదా అనుకుంటే పండుగ. తెలుగు భాషలో ఒత్తులు నేటితరానికి పెద్ద సమస్య. భాషా పండితులు, మేధావులు, శ్రేయోభిలాషులందరూ ఆలోచించి అసలు ఒత్తులే లేని తెలుగు భాషను ఆవిష్కరించడానికి ప్రయత్నించాలి. ఒత్తులు పలకలేని యాంకర్లను సానుభూతితో అర్థం చేసుకోవాలే గానీ, వారిని సంస్కరించడానికి ప్రయత్నించకూడదు. ఒత్తులు రాయలేనివారికి ప్రోత్సాహకాలు ఇవ్వాలి. పూర్తిగా ఇంగ్లిషులో రాయడంతో పోలిస్తే ఒత్తుల్లేకుండా అయినా తెలుగులో రాస్తున్నవారు దేవుళ్లతో సమానం. ఒత్తలేని జాతిని పొత్తిళ్లలో పెట్టుకొని కాపాడుకోవాలి. 'భావం ప్రధానం కానీ, భాష ప్రధానం కాదు' అన్న ఆధునికుల సిద్ధాంతాన్ని భాషా శాస్త్రవేత్తలు నిండు మనసుతో, నిర్మాణాత్మక దృష్టితో, వాస్తవ స్థితిగతుల నేపథ్యంలో అంగీకరించాలి. తెలుగు భాష అంతరించకపోవచ్చు కానీ, తెలుగు లిపి మాత్రం కచ్చితంగా అంతరించిపోయే ప్రమాదం ఉన్నది. దానికి మనమే కారణం. కానీ, మనం ఒప్పుకోం. సినిమా పాటలు విడుదల చేసినా.. భాష తెలుగే అయినా ఇంగ్లీషు లిపిలోనే ఉంటాయి. నెమ్మదిగా తెలు గు భాషను ఇంగ్లీషు లిపిలో రాయడం ఆచారం, పద్ధతి, ఫ్యాషన్‌గా అలవాటు చేశారు. మొన్నటిదాకా ఈ 'లిపి హత్యా' నేరాలు సినిమావారే చేసేవారు. ఇప్పుడు వారికి వాణిజ్య ప్రకటన లూ తోడయ్యాయి. 'మా తాజా కూరలే కొనండి' అన్న పిలుపును.. %మీఖ ఖుయిఖ ఎబతీఖశ్రీవ ఎశీఖఅఎఱ% అని ఇం గ్లిష్ లిపిలోనే అఘోరించాలి. పొరపాటున తెలుగు లిపి లో రాస్తే%ఔ% పాత రాతియుగపు గుహల్లో చెకుముకి రాళ్ల ను రాజేసి వంట చేసుకునే ఆదిమ మానవులు అనుకుంటారన్న పరమ నాగరిక ఆలోచన అయినా ఉండి ఉం డాలి! లేదా వెంటనే పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని జైల్లో పెడుతారన్న భయమైనా ఉండి ఉండాలి. మాయాబజార్లో పింగళి మాట%ఔ% 'పెళ్లి చేయమంటే కష్టం కానీబీ చెడగొట్టమంటే చిటికెలో పని' అన్నట్టు భాషను ఉద్ధరించాలంటే కష్టం కానీ, నాశనం చేయాలంటే చిటికెలో పని. రండి బాబు రండి! రండి తల్లీ రండి! తలా ఓ చెయ్ వేసి తెలుగు లిపిని నామరూపాల్లేకుండా చేద్దాం. తిలా పాపం తలా కడివెడు పంచుకుందాం. వారం, పది రోజుల వ్యవధిలో కొన్ని కోట్లమందిని ప్రభావితం చేయగల సినిమా అతి పెద్ద మాధ్యమం. మాస్ మీడియా. అలాంటి సినిమాల్లో ఏటికి ఎదురీదుతూ%ఔ% పట్టుమని నలుగురైనా తెలుగు భాషను, వ్యక్తీకరణను, సంస్కృతిని, మొత్తంగా తెలుగుతనాన్ని పట్టుకొని వేలాడుతున్నందుకు వారికి ప్రత్యేకంగా నమస్కరించాలి. ఏనాడో భాషా శాస్త్రవేత్తలు లెక్కకట్టినట్టుగా తెలుగు సినిమాల్లో ముప్పాతిక శాతం ఇంగ్లిషును విధిగా వాడాలి. అర్థం లేని ఆరు పాటల్లో అర్థమున్న రెండుపాటలైనా పూర్తిగా ఇంగ్లిషు భాషలోనే పెట్టాలి. దీనికి హాలీవుడ్‌కు వెళ్లాల్సిన పనే లేదు. మన వాళ్లెవరైనా, అందమైన తెలుగు రాయమంటే వణికిపోతారు కానీ, ఇంగ్లిషులో రాయమన్నా, పాడమన్నా అది మనకు వెన్నతో పెట్టిన మిథ్య. ఎలాగూ డిజిటల్ మీడియా అవసరాలు బాగా పెరిగాయి కాబట్టి పాటలకే కాకుండా మాటలకూ ఇంగ్లిష్ లిపిలో అక్షరాలు సినిమా మొత్తం వేయాలి. అసలు తెలుగు సినిమా మొత్తానికి ఇంగ్లీషు లిపిలో అక్షరాల్లేకపోతే సెన్సార్ వారు అనుమతించకూడదు. తెలుగు భాషను ఇంగ్లీషు లిపిలోకి దించుతున్న పుణ్య పురుషులకు ఉత్తమ లిప్యంతరీకరణ అవార్డులను ఇబ్బడి ముబ్బడిగా ఇవ్వాలి! మన పొరుగున కర్ణాటక సముద్రతీరం మంగళూరు- ఉడిపి ప్రాంతాల్లో తుళు మాట్లాడతారు. తుళు ప్రత్యేక భాషే అయినా, కోటి మందికి పైగా తరతరాలుగా మాట్లాడుతున్నా ఇప్పుడు లిపి లేదు. కన్నడ లిపిలోనే తుళు భాషను రాయాలి. నిజానికి ఆరు వందల ఏండ్ల కిందటి దాకా తుళుకు ప్రత్యేక లిపి ఉండేది. అనేక కారణాల వల్ల ఆ లిపి అంతరించిపోయింది. కృష్ణదేవరాయల మాతృభాష తుళు. తుళు తన సొంత లిపిని మరిచిపోయి, కన్నడ లిపిలోకి కుచించుకుపోయినట్టు%ఔ% మన తెలుగు లిపి కూడా ఇంగ్లిషులోకి కుచించుకుపోయి సొంత లిపిని పూర్తిగా మరిచిపోయే రోజులు ఎంతో దూరంలో లేవు. ఒక లిపి ఏర్పడటానికి వేల ఏండ్ల సమయం పడుతుంది. మొనదేలిన రాయి ప్రవాహంలో ఒరుసుకుని, ఒరుసుకుని నున్నగా, గుండ్రంగా తయారైనట్టు తెలుగు లిపి కూడా గుండ్రంగా, అందంగా ఏర్పడింది. నవ్వుతున్నట్టు 'అ' అక్షరం ఎంత అందంగా ఉంటుంది? పురివిప్పిన నెమలిలా 'ఖ' ఉంటుంది. కీర్తికి పెట్టిన కిరీటంలా 'గ' ఉంటుంది. బుగ్గన సొట్టలా 'ఠ' ఉంటుంది. రాయంచలా 'హ' ఉంటుంది. తెలుగు వర్ణమాల అచ్చులు, హల్లుల అందం, అవి ఏర్పడిన పద్ధతి మనకు పట్టని పెద్ద గ్రంథం. భాషకు శాశ్వతత్వం ఇచ్చేది, తరతరాలకు భాషను అందజేసేది లిపి. మాట్లాడే మొత్తం భాషకు ఒక్కోసారి లిపి చాలకపోవచ్చు. తెలుగులో దాదాపుగా మాట్లాడే భాషకు తగిన, బాగా దగ్గరైన వర్ణమాల ఉంది. అంత నిర్దుష్టమైన, నిర్దిష్టమైన లిపి తెలుగుకు ఉన్నది. ముత్యాల్లాంటి, రత్నాల్లాంటి తెలుగు అక్షరాలు మనకెందుకో వికారంగా కనిపిస్తాయి. అసహ్యించు కోవాల్సినవిగా అనిపిస్తున్నాయి. వాడకూడనివిగా అనిపిస్తాయి. తెలుగు భాష అవసరాలకే అయినా తెలుగు లిపిలో రాయడం తక్కువతనంగా అనిపిస్తుంది. తెలుగుకు తెలుగు లిపే అంటరానిదిగా అవుతున్నది. తెలుగును ఇప్పుడు ఇంగ్లిషులో రాయడం ఫ్యాషన్, మర్యాద, ట్రెండ్%ఔ% అన్నింటికీ మించి తెలుగు భాషను తెలుగు లిపిలో నే రాసే మైనారిటీ జాతి మీద భవిష్యత్తు లో దాడులు జరుగకుండా గట్టి భద్రత కల్పించాలి!

# మహా మృత్యుకాల హెచ్చరిక!

ఉష్ణమండల అడవులను కాపాడుకోగలిగితేనే కర్బన ఉద్గారాలను తగ్గించి వాతావరణాన్ని రక్షించుకోగలుగుతామని తాజా అధ్యయనం ఒకటి స్పష్టీకరిస్తోంది. పర్యావరణ మార్పులకు కారణమవుతున్న మానవ చర్యలపై అది ఆందోళన వ్యక్తంచేస్తోంది. దాన్ని పట్టించుకోకపోతే నష్టపోయేది మనమే! భూమిపై 53.88 కోట్ల సంవత్సరాల క్రితం మొదలైన పేలియోజోయిక్ యుగంలో చివరి అంకమైన పెర్మియన్ దశ 29.89 కోట్ల సంవత్సరాల నుంచి 25.19 కోట్ల సంవత్సరాల మధ్య నడిచింది. పెర్మియన్ దశలోనే భూమిపై పాంజియా అనే మహా ఖండం ఏర్పడింది. పెర్మియన్ దశ తరవాత 25.2 కోట్ల ఏళ్ల నుంచి 24.7 కోట్ల ఏళ్ల వరకు తొలి ట్రయాసిక్ దశ నడిచింది. పెర్మియన్- తొలి ట్రయాసిక్ దశల మధ్య భూమిపై వాతావరణ ఉత్పాతం సంభవించింది. ఇంతవరకు భూమిపై అయిదుసార్లు జీవజాతులు అంతమైపోగా, వాటిలో ఒకటి ఈ కాలంలోనే సంభవించింది. పెర్మియన్- తొలి ట్రయాసిక్ దశల మధ్య భూమిపై 80శాతం జీవరాశులు అంతరించి పోయాయి. దీన్నే మహా మృత్యుకాలంగా పరిగణిస్తారు.

### అంతుచిక్కని రహస్యం

మహా మృత్యుకాలంలో అతి శీతల సైబీరియాలో అగ్ని పర్వతాల మహా విస్ఫోటనాలు సంభవించాయి. వాతావరణంలోకి కనీవినీ ఎరుగనంత కర్బన ఉద్గారాలు విడుదలయ్యాయి. అవే మహా విలయానికి మూలకారణాలయ్యాయి. సైబీరియాలో భూమి కేంద్రక పెంకు (క్రస్ట్) గుండా మాంటిల్ శిలా ద్రవం ఉవ్వెత్తున విరజిమ్మడం వల్ల వాతావరణంలోకి భారీ పరిమాణంలో కర్బన ఉద్గారాలు చొచ్చుకొచ్చాయి. పెర్మియన్-ట్రయాసిక్ కర్బన ఉద్గారాల వల్ల 80శాతం భూ, జల జీవజాతులు అంతరించిపోయాయి. కార్బన్ డయాక్సైడ్, నీటి ఆవిరి, సల్ఫర్ డయాక్సైడ్‌లతో నిండిన ఉద్గారాలివి. సల్ఫర్ డయాక్సైడ్ కర్బన ఉద్గారం కాకపోయినా అది నీటి ఆవిరితో కలిసినప్పుడు ఆమ్ల వర్షం కురవడమే కాదు, తీవ్ర వాయు కాలుష్యమూ ఏర్పడుతుంది. సల్ఫర్ డయాక్సైడ్ వాతావరణంలో సృష్టించే ఏరోసాల్స్ వల్ల వాతావరణంలో వేడి పెరిగిపోతుంది. అగ్నిపర్వతాలు విరజిమ్మే



వాయువులలో మీథేన్ కూడా ఉండి భూఉష్ణోగ్రతను పెంచేస్తుంది. పెరిగిపోయిన కర్బన ఉద్గారాలు, వాయు, సముద్ర కాలుష్యాలు కలిసి సముద్రాలను విపరీతంగా వేడెక్కించాయి. ఈ మహోగ్ర ఉష్ణ పరిస్థితులు ఏకంగా 50 లక్షల సంవత్సరాలపాటు కొనసాగి భూమిని కొలిమిలా మార్చేశాయి. దీనికి కారణమేమిటో శాస్త్రజ్ఞులకు ఇప్పటికీ అంతుచిక్కలేదు. కార్బన్ డయాక్సైడ్ కలిసిన వర్షపు నీరు కొంత ఆమ్లత్వాన్ని సంతరించుకుంటుంది. దానివల్ల రాళ్లలోని సిలికాన్ కరిగిపోయి స్థిరమైన కార్బనేట్ శిలలుగా మారతాయి. దీనివల్ల కర్బన విభజన జరిగి పర్యావరణం మళ్లీ స్థిరత్వం సంతరించుకుంటుంది. దానివల్ల వాతావరణంలోని కార్బన్ డయాక్సైడ్ అగ్నిపర్వత విస్ఫోటనాలకు ముందునాటి స్థాయికి తగ్గిపోవాల్సి ఉన్నా అలా జరగలేదు. భూతల, సముద్రతల పర్యావరణ వ్యవస్థలు లక్ష సంవత్సరాలైనా పూర్వ స్థితికి రాలేదు. ఈ విపరీత పరిణామంపై వుహాన్‌లోని చైనా భూతత్వ శాస్త్రాల విశ్వవిద్యాలయం, బ్రిటన్‌లోని లీడ్స్ విశ్వవిద్యాలయ పరిశోధకులు కలిసి ఓ అధ్యయనం చేశారు. దాని ఫలితాలు విఖ్యాత వైజ్ఞానిక పత్రిక 'నేచర్'లో ఇటీవల ప్రచురితమయ్యాయి. ఆ అధ్యయనంలో భాగంగా నైరుతి చైనాలోని శిలల్లో పెర్మియన్-ట్రయాసిక్ యుగంలో అంతరించిపోయిన జీవజాతుల ఆనవాళ్లను విశ్లేషించారు. నాటి శిలాజాలనూ పరిశీలించారు. తద్వారా పెర్మియన్-ట్రయాసిక్ యుగంలో వృక్షజాతుల తీరుతెన్నులను ఆరాతీశారు.

### అడవులే రక్షా కవచాలు

పెర్మియన్-ట్రయాసిక్ యుగంలో ఆమ్ల వర్షాలు, అత్యధిక వేడిమి వల్ల ఉష్ణ మండల అరణ్యాలు నశించిపోయాయి. ఫలితంగా వాతావరణంలో అతిగా చేరిపోయిన కార్బన్ డయాక్సైడ్‌ను పీల్చుకోగల చెట్లు లేకుండా పోయాయి. దీంతో కార్బన్ డయాక్సైడ్ ప్రభావం దీర్ఘకాలం కొనసాగి భూతాపం అడ్డులేకుండా పెరిగింది. పెర్మియన్-ట్రయాసిక్ యుగం ఏకంగా 50 లక్షల సంవత్సరాలపాటు కొనసాగిందంటే కారణమిదే. అడవులు మళ్లీ వేగంగా పెరిగి ఉంటే ఈ ఉష్ణ యుగం ముందుగానే ముగిసి వాతావరణం మళ్లీ తేరుకునేది. పెర్మియన్ మహా మృత్యుకాలపు వాతావరణంలో కార్బన్ డయాక్సైడ్ ఆరు రెట్లకు పైగా పెరిగిపోయింది. ఆ కాలంలో భూవాతావరణంలోకీ, సముద్రాల్లోకీ 3,900 నుంచి 12వేల గిగాటన్నుల వరకు కర్బనం చేరిపోయింది. దీంతో పోలిస్తే 2022లో కర్బన ఉద్గారాల పరిమాణం 36.8 గిగాటన్నులు మాత్రమే. అయినా కూడా ఇప్పుడు భూఉష్ణోగ్రత మానవులు భరించలేని స్థాయికి చేరుకుంది. గడిచిన ఎనిమిది లక్షల సంవత్సరాలలో ఎన్నడూ లేనంతగా ఇప్పుడు వాతావరణంలో

## బి ఆర్ఎస్ నేతలకు ఓటు అడిగే నైతిక హక్కు లేదు

- మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్



ఆత్మకూర్/ **కదిలించే వార్త/ ఆగస్టు 04:** అధికారంలో ఉన్నప్పుడు నిరుపేదలను పట్టించుకోకుండా అందిన కాడికి దోచుకున్న బీఆర్ఎస్ పాలకులకు ఏ ముఖం పెట్టుకుని ప్రజలను ఓటు అడుగుతారని కేవలం టిఆర్ఎస్ ప్రజాప్రతినిధుల బాగుపడ్డారని ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలు బాగుపడుతున్నారని మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ అన్నారు. సోమవారం ఆత్మకూర్ మండలం పెద్దాపురం గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం గ్రామ కమిటీ అధ్యక్షులు ముసుకు మనో వర్ధన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పది సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా ప్రభుత్వ స్థలాలు ఉన్న నిరుపేదలకు ఇవ్వకుండా కబ్జాలకు పాల్పడ్డారని వాటిని తిరిగి స్వాధీనం చేసుకుని నిరుపేదలకు అందజేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయి. వాటిని చూసి ఓరువలేని టీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వాటిని ప్రజలు గమనిస్తున్నారని గుర్తుంచుకోవాలన్నారు. 20 సంవత్సరాలు తప్పుడు ప్రచారాలు చేసిన కూడా కాంగ్రెస్ ప్రభుత్వందే అధికారం అన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంకే చెందుతుందన్నారు. టిఆర్ఎస్ హయాంలో పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులే బాగుపడ్డారు తప్ప నిరుపేదలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందలేదన్నారు. అడవులందరికి ఇందిరమ్మ గృహాలు అందించడంతోపాటు వాటి విని వెంటనే బిల్లులు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కక్కెర్ల రాజు, కాంగ్రెస్ జిల్లా నాయకులు లకిడి హరీష్, లాసాని విలన్, లోలాట రాజు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## జర్నలిస్టులపై సీఎం చేసిన
## అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

-సీఎం తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని జర్నలిస్టుల క్షమాపణ చెప్పాలి

-ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్!



ఆత్మకూర్ /**కదిలించే వార్త/ ఆగస్టు 04:** జర్నలిస్టులపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ అన్నారు.సోమవారం హనుమకొండలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల మద్దతుతోనే గద్దెనెక్కిన సీఎం అక్షరం ముక్క రానోడు జర్నలిస్టుగా చాలామంది అవుతున్నాడని కించపరచడం సరైనది కాదని వెంటనే ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని జర్నలిస్టులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ బద్ధమైన సీఎం పదవిలో ఉండి పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా మాట్లాడడం గర్హనీయమని పేర్కొన్నారు. సీఎం వెంటనే జర్నలిస్టులకు వెంటనే క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది కలకోటి మహేందర్, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకుడు మోరే ఐలయ్య తదితరులు పాల్గోన్నారు.

## చెరువులో నీళ్లు ఉన్న ఎత్తని తూము!

వరి నాట్ల సమయం దాటిపోతున్నా స్పందించని అధికారులు

అయోమయంలో ఆయకట్టు రైతులు!



ఆత్మకూర్/ **కదిలించే వార్త/ ఆగస్టు 04:** అంతట వరి నాట్లు పూర్తవుతున్న ఆత్మకూర్ పెద్ద చెరువు కింద మాత్రం అధికారులు నిర్లక్ష్యం మూలంగా ఆయకట్టు సాగుకు నోచుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిచిన వర్షాలకు చెరువులో సుమారు సాగుకు సరిపడ నీళ్లు ఉన్నప్పటికీ తూము ఎత్తి పారకానికి నీళ్లు వదల పోవడంతో రైతులు అయోమయ పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. చెరువు ఆయకట్టుపై సంబంధిత ఐబి రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు బాటంగా ఆరోపిస్తున్నారు గత ఏడాది చెరువులో పుష్కలంగా సాగునీళ్లు ఉన్నప్పటికీ గుర్తుతెలియని వ్యక్తులు ఎండాకాలం అంతా తూములు ఎత్తి చెరువులో చుక్క నీరు లేకుండా బయటకు వృధాగా పంపారు. ఇదంతా ఐబి అధికారులకు కనుసనల్లోనే జరిగిందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చాపల కోసమే సా గునీటిని వృధాగా బయటకు పంపారని రైతులు ఇరిగేషన్ అధికారులకు మొరపెట్టుకున్న ఫలితం లేకుండా పోయిందని రైతులు ఆరోపిస్తున్నారు. అదే నీరు వృధా చేయకుండా గనుక ఉంటే ఇప్పటికీ చెరువు మొత్తం పడి నాట్లు పడేవని రైతులు అంటున్నారు ఈ ఏడాది ఆలస్యంగా కురిసిన వర్షాలకు కాస్త ఆలస్యంగా సరిపడ సాగునీరు వచ్చినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడంతో విస్మయం వ్యక్తం చేస్తున్నారు ఈ ఏడాది వరినట్లు వేసుకునే కాలం దగ్గర పడుతున్న నారుమర్లకు వరి నాట్లకునిరంధించేందుకు తూములు ఎత్తకుండా ఎందుకు సంకోచిస్తున్నారని రైతులు సంబంధిత అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చొరచూపి ఆయకట్టు రైతులకు నీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు పెద్ద చెరువు కింది ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

## విద్య స్వేచ్ఛను భరించే
## విద్యాశాఖ జీవనం రద్దు చేయాలి....

ఏఐఎఫ్డిఎస్ జిల్లా కార్యదర్శి సిపి నాగేంద్ర కుమార్



కడప**కదిలించే వార్త/ ఆగస్టు 04:** విద్యా స్వేచ్ఛను హరించే విద్యాశాఖ జీవో ను రద్దు చేయాలని డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు కి వినతిపత్రం ఇవ్వడం జరిగినదని. అఖిలభారతం ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య జిల్లా కార్యదర్శి సిపి నాగేంద్ర కుమార్ తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ విద్యాశాఖ అధికారులు విడుదల చేసినటువంటి నూతన జీవో ఉత్తర్వులు పాఠశాలలోనికి మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు మినహా, ఎవరిని అనుమతించరాదని పాఠశాల విద్యాశాఖ ఇచ్చిన ఉత్తర్వులు విద్యార్థుల స్వేచ్ఛను. ప్రజాస్వామిక హక్కులను హరించే విధంగా ఉన్నాయి. ఈ యొక్క జీవనం వెనుకకు తీసుకోవాలని వారన్నారు. పాఠశాల విద్యా కమీషనర్ ఇచ్చిన ఉత్తర్వులు మూలంగా విద్యార్థులు తమ స్వేచ్ఛను కోల్పోతారని అన్నారు. ఇది విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలు తెలుసుకునేందుకు వెళ్ళిన వారికి ఈ ఉత్తర్వులు ద్వారా అనుమతులు ఉండబోవని దీని ద్వారా విద్యార్థుల సమస్యలు బయటకి రాకుండా విద్యార్థులనోరు నొక్కే ప్రయత్నమేనని అర్థం అవుతుంది. ఇటువంటి వైఖరి సరైనది కాదు. విద్యాశాఖకు మంత్రిగా ఉన్న నారా లోకేష్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యార్థి సంఘాలతో సంప్రదింపులు జరిపేవారు. వారి పాత్రను గుర్తిచేసారు. ఎటువంటి రాజకీయాలకు తావివ్వొద్దని చెప్తున్న విద్యాశాఖ పిటిఎం పేరుతో చేసేందేమిటి. ఎంఎల్ఏలు వారి అనుచరులు పాఠశాలల్లోకి వచ్చి సమస్యలు చెప్పినవారిని బెదిరించిన సంఘటనలు కూడా ఉన్నాయి కదా అటువంటి సమయంలో విద్యాశాఖ ఎటువంటి చర్యలు చేపట్టింది. వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఉత్తర్వులు ద్వారా ప్రయివేటు, కార్పోరేటు పాఠశాలల్లో విద్యావ్యాపారాన్ని, అక్కడ జరిగే అరాచకాలను వామపక్ష విద్యార్థి సంఘాలు అడ్డుకొని, ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ జీవో ద్వారా ఇక నుండి ప్రైవేటు వ్యాపారం, అక్రమాలను బయటకు తీసే అవకాశం లేకుండా పోతుంది. దీంతో వారి దోపిడీని ఇష్టాను రాజ్యాంగ పెంచుకోవడం జరుగుతుంది అని వారన్నారు. అదేవిధంగా ప్రజాస్వామ్య స్వేచ్ఛను హరించే విధంగా ఉన్న ఈ జీవోను వెంటనే వెనుకకు తీసుకోవాలని లేనియెడల ఏఐఎఫ్డిఎస్ విద్యార్థి సంఘాలుగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు డిమాండ్ చేశారు.

## తెలంగాణ ప్రాంత ప్రజల మనోభావాలను
# రెచ్చగొట్టే విధంగా రాష్ట్ర మంత్రుల వ్యాఖ్యలు

పోలవరం నుండి వృధాగా పోతున్న నీటి

వనరులను వాడుకుంటే నానాయాగి చేస్తున్నారు

ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



పులివెందుల **కదిలించే వార్త/ ఆగస్టు 04:** బనకచర్ల మరియు పోలవరం స్వరూపం పై అవగాహన ఉన్న కేవలం తెలంగాణ ప్రాంత ప్రజల మనోభావాలను రెచ్చగొట్టే విధంగా తెలంగాణ రాష్ట్ర మంత్రులు వ్యవహరిస్తున్నారని, పోలవరం నుండి సముద్రంలోకి వృధాగా పోతున్న నీటి విలువలను వినియోగం లోకి తెచ్చుకోవాలన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలను తప్పుపడుతూ మంత్రులు నానా యాగి చేస్తున్నారని తెదేపా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు పై తెలంగాణ మంత్రులు చేసినటువంటి వ్యాఖ్యలను ప్రతిఘటించారు. పోలవరం ప్రాజెక్టు తర్వాత గోదావరి సముద్రంలో కలిసే సందర్భంలో సుమారు 3000 టి ఎం సి నీరు సముద్ర గర్భంలో కలవడం జరుగుతోందని వాటిలో భాగంగానే కేవలం 200 టీఎంసీల నీరును బనకచర్ల ప్రాజెక్టు ద్వారా రాయలసీమ ప్రాంతానికి నీరు అందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలన్నది ఏపీ ప్రభుత్వ లక్ష్యమని, తెలంగాణ ప్రాంతంలో నిర్మించినటువంటి కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సుమారు 250 టీఎంసీల నీరు దిగువ ప్రాంతాలకు వెళ్లకుండా కట్టడి చేయగలిగారని వీటి ద్వారా దిగువ ప్రాంతమైన ఆంధ్రప్రదేశ్ కు నష్టం జరిగే అవకాశం ఉన్నప్పటికీ ఆనాడు ఈ ప్రాంతాల మధ్య ఉన్నటువంటి స్నేహపూర్వక భావంతో ఆనాడు కాళేశ్వరం ప్రాజెక్టును అన్ని రాజకీయ పార్టీలు వ్యతిరేకించలేదని, బనకచర్ల ప్రాజెక్టు ద్వారా తెలంగాణ ప్రాంతానికి ఏమాత్రం అన్యాయం జరిగే పరిస్థితి లేదని కేవలం జగన్మోహన్ రెడ్డికి మేలు చేయాలి మరియు ప్రాంతీయ ద్వేషాలను రెచ్చగొట్టాలన్న దురాలోచనతో కాంగ్రెస్ పార్టీ మంత్రులు మాట్లాడుతున్నారని, రెండు తెలుగు రాష్ట్రాలు రెండు కళ్ళలాంటివని రెండు ప్రాంతాలకు అన్యాయం చేసే ఆలోచన తమకు లేదని కేవలం వృధాగా పోతున్న నీటిని వినియోగించుకునేందుకే ప్రాజెక్టును రూపొందిస్తున్నామని మాట్లాడిన లోకేష్ బాబు మాటలను తప్పుపడుతున్నారని, ఇటీవల కేంద్ర ప్రభుత్వ జల వనరుల శాఖ ఇరు రాష్ట్ర మంత్రుల మధ్య సమావేశాన్ని ఏర్పాటు చేసి వివిధ సమస్యల పరిష్కారం కోసం మరియు సాగునీటి ప్రాజెక్టులపై సందర్భంగా బనకచర్ల మరియు పోలవరం ప్రాజెక్టుపై చర్చ జరగలేదని రేవంత్ రెడ్డి పేర్కొనగా ఉత్తంకుమార్ రెడ్డి మాత్రం మరో విధంగా మాట్లాడుతున్నారని ఇప్పటికైనా ఆ రాష్ట్ర మంత్రులు లోకేష్ బాబు పైన మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పైన అవాకులు చెవాకులు తేలకుండా పనిచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేప నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మా స్కూలు మాకు కావాలంటూ చెన్నేపల్లి గ్రామస్తులు
## చేసిన కష్టం అంతా ఇంతా కాదని చెప్పుకోవచ్చు

విద్యార్థులు గ్రామస్తులు



కడప **కదిలించే వార్త/ ఆగస్టు 04:** కడప జిల్లా అట్లూరు మండలం ఎస్ వెంకటాపురం (చెన్నేపల్లి) లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు పూర్వ వైభోగం రావడం జరిగింది.గతంలో మా స్కూల్ మాకు కావాలంటూ చెన్నేపల్లి గ్రామస్తుల చేసిన కష్టం అంతా ఇంతా కాదనిసి అనుకోవచ్చు చెన్నేపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఒకటి నుంచి ఐదో తరగతి వరకు ఉండేలా కృషిచేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యశాఖ మంత్రి నారా లోకేష్, బద్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ రితిష్ రెడ్డి, టిడిపి నాయకులు, డిసిసి బ్యాంకు చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి, టిడిపి ఎన్నారై యువ నాయకులు పాలకొండు రాజశేఖర్ రెడ్డి లకు చెన్నేపల్లి గ్రామస్తులు, పాఠశాల పిల్లలు కలిసి వారికి పాలాభిషేకం చేశారు.అనంతరం కోటపాటి నరసింహులు, పిట్టు బాలకృష్ణ, కోటపాటి పెంచలయ్య ఆధ్వర్యంలో థాంక్యూ సీఎం సార్ అని కేక్ కట్ చేసి గ్రామస్తులందరికీ మిఠాయిలు పంచుకున్నారు.చెన్నేపల్లి స్కూల్ కమిటీ చైర్మన్ పిట్టు సుష్మ కుమారి,కోటపాటి ఆదిలక్ష్మిమ్మ, నాగదాసరి అంకమ్మ, సమక్షంలో స్కూల్ పిల్లలకు, గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.మా చెన్నేపల్లి గ్రామంలో స్కూల్ నిలబడడానికి సహకరించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఓ ఎస్ డి ఆకుల వెంకటరమణ, తెలుగుదేశం పార్టీ ఎన్ఆర్ఐ నాయకులు పాలకొండు రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ , రాష్ట్ర జాయింట్ డైరెక్టర్, జిల్లా కలెక్టర్, డిఇఓ లకు గ్రామస్తులందరూ కృతజ్ఞతాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నేపల్లి స్కూల్ కమిటీ సభ్యులు, గ్రామస్తులు నాగదాసరి ఓబులేసు, నరసింహులు, నారాయణ, ఎరుకలయ్య, వెంకటయ్య, పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## భారతదేశ భద్రతకు రాయలసీమ దిక్కు

డాక్టర్ కుంచం వెంకట సుబ్బారెడ్డి



కడప **కదిలించే వార్త/ ఆగస్టు 04:** భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 అనుసరించి 12 జిల్లాలతో కలిపి కేంద్ర పాలిత ప్రాంతంగా రాయలసీమ రాష్ట్రమును ఏర్పాటు చేస్తే గౌరవంతోపాటు భారత దేశ భద్రతకు రాయలసీమ దిక్కు అని రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి అన్నారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాయలసీమ రాష్ట్రం కావాలంటే కడప, కర్నూలు, నెల్లూరు, చిత్తూరు, అనంతపురం, ప్రకాశం, వేల్లూరు, క్రిష్ణగిరి, బళ్ళారి, రాయచూరు, చిత్రదుర్గ, కోలార్ కలిసి 12 జిల్లాలతో ప్రత్యేక రాయలసీమ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాటం కైనసిద్ధమన్నారు. భారతదేశ అభివృద్ధి మార్గంలో ప్రయాణిస్తున్న మన దేశాన్ని అన్ని విధాలా దెబ్బ తీయాలే లక్ష్యంతో పని చేస్తున్న చైనా, పాకిస్తాన్, భారత దేశాన్ని అష్ట దిగ్బంధనం చేస్తూ, మన దేశం చుట్టూ ప్రక్కల వున్న అన్ని దేశాలను మనకు వ్యతిరేకంగా తయారు చేస్తున్నాయి. నేపాల్, బర్మా, బంగ్లాదేశ్, చైనా, పాకిస్తాన్, శ్రీలంక, మాల్దీవులు, కొత్తగా వచ్చిన ఆఫ్గాన్ ప్రభుత్వం మనకు పూర్తిగానో కొద్దిగానో వ్యతిరేకంగా మారాయి. యుద్ధమే కనుక వస్తే మన రాజధాని డిల్లా పెను ప్రమాదానికి లోనవుతుంది. ఈ విషయాన్ని గమనించే మహా మేదావులైన అంబేద్కర్, అటల్ బిహార్ వాజ్ పాయ్, అబ్దుల్ కలాం వంటి వారు భారత దేశానికి రెండవ రాజధాని ఉండాలని అదీ దక్షిణ భారత దేశం లోనే ఉండాలని తెలియచేసారు. ప్రస్తుత పరిస్థితుల్లో దక్షిణ భారత దేశం అంతటిలోకి అత్యంత అనుకూలమైన అత్యంత భద్రత గల ప్రాంతం రాయలసీమ ఒక్కటే. (12 జిల్లాలలో కూడిన రాయలసీమ) దేశానికి రెండో రాజధానిగా అభివృద్ధి చేయడానికి కావాల్సిన అత్యంత తక్కువ ధరకే లభించే భూమి, మానవ వనరులు పుష్కలంగా ఉన్న ప్రాంతం రాయలసీమ ఒక్కటే. గల 30 సంవత్సరములుగా మేము కోరుతున్నట్లు 12 జిల్లాలను కలిపి రాయలసీమను కేంద్ర పాలిత ప్రాంతంగా చేసి, ఈ కేంద్ర పాలిత ప్రాంతాన్ని దేశానికి రెండో రాజధానిగా చేసే దేశానికి భద్రత మాప్రాంత ప్రజలకు న్యాయం ఒకసారి లభించినట్లు అవుతుందన్నారు.

## విద్య స్వేచ్ఛను భరించే
## విద్యాశాఖ జీవనం రద్దు చేయాలి....

ఏఐఎఫ్డిఎస్ జిల్లా కార్యదర్శి సిపి నాగేంద్ర కుమార్



కడప**కదిలించే వార్త/ ఆగస్టు 04:** విద్యా స్వేచ్ఛను హరించే విద్యాశాఖ జీవో ను రద్దు చేయాలని డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు కి వినతిపత్రం ఇవ్వడం జరిగినదని. అఖిలభారతం ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య జిల్లా కార్యదర్శి సిపి నాగేంద్ర కుమార్ తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ విద్యాశాఖ అధికారులు విడుదల చేసినటువంటి నూతన జీవో ఉత్తర్వులు పాఠశాలలోనికి మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు మినహా, ఎవరిని అనుమతించరాదని పాఠశాల విద్యాశాఖ ఇచ్చిన ఉత్తర్వులు విద్యార్థుల స్వేచ్ఛను. ప్రజాస్వామిక హక్కులను హరించే విధంగా ఉన్నాయి. ఈ యొక్క జీవనం వెనుకకు తీసుకోవాలని వారన్నారు. పాఠశాల విద్యా కమీషనర్ ఇచ్చిన ఉత్తర్వులు మూలంగా విద్యార్థులు తమ స్వేచ్ఛను కోల్పోతారని అన్నారు. ఇది విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలు తెలుసుకునేందుకు వెళ్ళిన వారికి ఈ ఉత్తర్వులు ద్వారా అనుమతులు ఉండబోవని దీని ద్వారా విద్యార్థుల సమస్యలు బయటకి రాకుండా విద్యార్థులనోరు నొక్కే ప్రయత్నమేనని అర్థం అవుతుంది. ఇటువంటి వైఖరి సరైనది కాదు. విద్యాశాఖకు మంత్రిగా ఉన్న నారా లోకేష్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యార్థి సంఘాలతో సంప్రదింపులు జరిపేవారు. వారి పాత్రను గుర్తిచేసారు. ఎటువంటి రాజకీయాలకు తావివ్వొద్దని చెప్తున్న విద్యాశాఖ పిటిఎం పేరుతో చేసేందేమిటి. ఎంఎల్ఏలు వారి అనుచరులు పాఠశాలల్లోకి వచ్చి సమస్యలు చెప్పినవారిని బెదిరించిన సంఘటనలు కూడా ఉన్నాయి కదా అటువంటి సమయంలో విద్యాశాఖ ఎటువంటి చర్యలు చేపట్టింది. వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఉత్తర్వులు ద్వారా ప్రయివేటు, కార్పోరేటు పాఠశాలల్లో విద్యావ్యాపారాన్ని, అక్కడ జరిగే అరాచకాలను వామపక్ష విద్యార్థి సంఘాలు అడ్డుకొని, ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ జీవో ద్వారా ఇక నుండి ప్రైవేటు వ్యాపారం, అక్రమాలను బయటకు తీసే అవకాశం లేకుండా పోతుంది. దీంతో వారి దోపిడీని ఇష్టాను రాజ్యాంగ పెంచుకోవడం జరుగుతుంది అని వారన్నారు. అదేవిధంగా ప్రజాస్వామ్య స్వేచ్ఛను హరించే విధంగా ఉన్న ఈ జీవోను వెంటనే వెనుకకు తీసుకోవాలని లేనియెడల ఏఐఎఫ్డిఎస్ విద్యార్థి సంఘాలుగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు డిమాండ్ చేశారు.

## సీతారాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం



పులివెందుల **కదిలించే వార్త/ ఆగస్టు 04:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురం బిసి కాలనీలో సోమవారం శ్రీ సీతారామ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో వేదమంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలకు ఆలయ నిర్వహకుల ప్రత్యేక ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా పులివెందుల మున్సిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి లకు ఆలయ నిర్వహణ ఘనస్వాగతం పలికి దుశాల్వాతో సత్కరించారు అనంతరం వేద పండితులచే సీతారాముల వారికి విశేష పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు అందుకోవడం జరిగింది. అనంతరం వైయస్ మనోహర్ రెడ్డి ఆలయ నిర్వాహకులతో మాట్లాడుతూ సీతారాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమ పూజలో పాల్గొనడం సంతోషాన్ని కలిగిస్తోందని, ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆలయ నిర్వహకులకు తెలియజేశారు. అనంతరం ఆలయ నిర్వహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు నాయుడు,కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి, వెంకటాపురం గ్రామ ప్రజలు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయం లో
## ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం



సింహాద్రిపురం **కదిలించే వార్త/ ఆగస్టు 04:** పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలం కసనూరు గ్రామంలో కొలువై ఉన్న శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయంలో సోమవారం వేదమంత్రోచ్చారణల మధ్య ఘనంగా ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమాలను కోడుమూరు జానకిరామ శర్మ రవీంద్రనాథ్ స్వాముల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాశీ విశ్వేశ్వర ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ 18 అడుగులు గల ఒకే రాతిలో మొలచిన ధ్వజస్తంభం, ధ్వజస్తం 18 టన్నుల బరువు గల ధ్వజస్తంభాన్ని రెండు జెసిపి సహాయాలతో భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రతిష్ట కార్యక్రమాలను నిర్వహించారు. ఈ ధ్వజస్తంభ దాతలు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి మరియు దాతల సహాయ సహకారాలతో నిర్వహించారు. వాటిలో భాగంగా గ్రామ దేవత పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట యంత్ర ప్రాణ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వహకులు ఏర్పాటుచేసిన తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ప్రజాసంఖ్యలో పాల్గొన్నారు

## బ్రాహ్మణపల్లి లో దాహార్తి సమస్య సత్వరమే పరిష్కారం

మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు



పులివెందుల **కదిలించే వార్త/ ఆగస్టు 04:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి లో నీటి సమస్య తలెత్తడంతో మున్సిపల్ అధికారులకు తెలుపగా సత్వరమే పరిష్కార మార్గం చూపడం జరిగిందని అవార్డు కౌన్సిలర్ మూలిమహేశ్వర్ రెడ్డి మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వాటిలో భాగంగా బ్రాహ్మణపల్లిగ్రామంలో బీసీ కాలనీలో సింగిల్ ఫేస్ మోటర్ కాలిపోయినవి దాన్ని ప్లేసులో కొత్త మోటర్. 2 హెచ్ పి మోటర్ బిగించడం జరుగుతున్నది బ్రాహ్మణపల్లి గ్రామ ప్రజల దాహార్తిని తీర్చడానికి కృషి చేసిన మున్సిపల్ కమిషనర్ కి గ్రామ ప్రజల తరఫున మరియు వార్డు తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నాము . ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు


## ప్రచార ఆరంభంలో గంగమ్మ
## తల్లికి ప్రత్యేక పూజలు గెలుపే లక్ష్యంగా

ఇంటింటా ప్రచారంలో ఎంపీ అవినాష్ రెడ్డి- వైసీపీ శ్రేణులు

కూటమి అపద్ధపు హామీలను ప్రజలకు వివరిద్దాం ఎంపీ



పులివెందుల **కదిలించే వార్త/ ఆగస్టు 04:** పులివెందుల మండల జడ్పిటిసి స్థానానికి సంబంధించి ఈ నెల 12వ తారీకు జరగబోవు ఎన్నికలలో వైసిపి జడ్పిటిసి అభ్యర్థి హేమంత్ రెడ్డిని ప్రజాదరణతో అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని, గెలుపే లక్ష్యంగా, కూటమి అబద్ధం హామీలను ప్రజలకు వివరిస్తూ, వైసీపీ శ్రేణులతో కలిసి ఇంటింటా ప్రచార కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఎంపీ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా సోమవారం మధ్యాహ్నం 1 గంటకు మండల పరిధిలోని అచ్చువెల్లి గ్రామం గంగమ్మ గుడి లో విశేష పూజలు నిర్వహించి గంగమ్మ తల్లి ఆశీస్సులు అందుకొని, అనంతరం మన పార్టీ జడ్పిటిసి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీలు రామసుబ్బారెడ్డి, రమేష్ యాదవ్, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి, మరియు వైసిపి కార్యకర్తలు అభిమానులు తదితరుల ఆధ్వర్యంలో ముమ్మరంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టారు. ముందుగా ఎంపీ అవినాష్ రెడ్డికి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి గడపగడపకు వెళ్లి ఎంపీ అవినాష్ రెడ్డి ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా పలకరిస్తూ వైసిపి జడ్పిటిసి అభ్యర్థి హేమంత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థిస్తూ, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గత ప్రభుత్వ హయాంలో చేసిన ప్రతి పథకాన్ని వివరిస్తూ, రానున్న జడ్పిటిసి ఎన్నికల్లో



వైసిపి అభ్యర్థి హేమంత్ రెడ్డి ఫ్యాన్ గుర్తుకు తమ విలువైన ఓటును వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థిస్తూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కొన్ని నెలల గడుస్తున్న ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని, కేవలం వైసీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టడం, పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని జడ్పిటిసి ఎన్నికలలో నీచ రాజకీయం చేపడుతున్నారని, పచ్చ నేతల కుట్రలు అడ్డుకట్ట వేసే విధంగా రానున్న జడ్పిటిసి ఎన్నికల తో బుద్ధి చెప్పాలని, చంద్రబాబు పాలన భవిష్యత్తుకు అంధకారం అవుతుందని, ప్రజలకు వివరిస్తూ ప్రచార కార్యక్రమాలతో ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో అచ్చువెల్లి గ్రామ ప్రజలు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా భాగవత సప్తహ పఠనం



సింహాద్రిపురం **కదిలించే వార్త/ ఆగస్టు 04:** సింహాద్రిపురం మండలం కసనూరు గ్రామంలో కొలువై ఉన్న శ్రీదేవి భూదేవి చెన్నకేశవ స్వామి ఆలయంలో సోమవారం భాగవత సప్తహ పఠనం భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన విశేష పూజలు అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం భక్తుల భక్తిశ్రద్ధలతో మంత్రపుష్పం కలశ ప్రదర్శన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పులివెందుల భాగవత భక్త సమాజ నిర్వహణ గ్రామస్తులు దాతల సహకారంతో విజయవంతంగా ముగిసింది. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ వివాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు చెన్నకేశవరెడ్డి నారాయణరెడ్డి పాపిరెడ్డి, రంగనాథ్ , గంగిరెడ్డి, సాంబశివారెడ్డి, రామలింగారెడ్డి, విజయ కుమార్ శర్మ, ప్రొద్దుటూరు గురు దేవ్ రామిరెడ్డి, గోపాలకృష్ణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# చైర్మన్ బొల్లు శ్రీనివాస్ రెడ్డిని

## డైరెక్టర్లను సన్మానించిన జనసైనికులు



పామిడి**కదిలించే వార్త/ ఆగస్టు 04:** గుంతకల్లు నియోజకవర్గం పామిడి కొత్తపల్లి సొసైటీ సహకార సంఘం చైర్మన్ గా బి శ్రీనివాస్ రెడ్డికి అవకాశం దక్కింది వీటితోపాటు జనసేన పార్టీకి చెందిన డైరెక్టర్ ఖాదర్ బాషా తెలుగుదేశం పార్టీకి చెందిన పద్మావతికి డైరెక్టర్గా అవకాశం దొరికింది అందులో భాగంగానే జనసైనికులు శ్రీనివాస్ రెడ్డికి ఖాదర్ బాషాకు పద్మావతికి ప్రత్యేకంగా సన్మానం చేసి ర్యాలీలో పాల్గొన్నారు అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు జన సైనికులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాన్ని గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరామ్ ఇచ్చిన మాట నిలుపుకున్నారన్నారు ఎందుకంటే ఎన్నికల సమయంలో కూటమిప్రభుత్వం కచ్చితంగా అధికారంలోకి వస్తుందని ఆ రోజు కలిసిమెలిసి పనిచేశారు ఇప్పుడు అందరికీ అవకాశం తగ్గడంతో జనసైనికులు హర్ష వ్యక్తం చేశారు ఏది ఏమైనా రాబోయే రోజుల్లో కూటమి నాయకులు కలిసి మెలసి పనిచేస్తామనిఎందుకంటే ఈ కమిటీలు ద్వారా నూతన ఉత్సాహం తో పని చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెంకట శివ యాదవ్,ఏడీసీసీ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి,పామిడి మండల తెదేపా ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్,జనసేన పార్టీ నాయకులు,పాల్యాం శర్మాస్,కరూరు జగదీష్ షేక్షావలి, వడ్డే రాము,కత్రిమల సుబ్బు,నిజాం,లాలు, అంజి,వడ్డే,రవి, సురేష్, నెమ్మలపల్లి ధన తెలుగుదేశం పార్టీ నాయకులు కన్వీనర్ బి మోహన్ కృష్ణ, సురేష్ రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్రిమల ప్రభాకర్ చౌదరి జింకల సంజీవ,మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్,పాలెం ఆదినారాయణ,ఓబులాపురం వెంకటేష్ కొండాపురం రంగస్వామి, బాబావలి, నల్ల బొతుల శ్రీనివాసులు,సుంకప్ప, శ్రీరాములు, కుమార్ బాలరాజు,బిజెపి నాయకులు అంజి నాయక్,లక్ష్మీదేవి, మనోహర్, అనిల్,కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కూటమి జడ్పీటీసీ అభ్యర్థి ఉపఎన్నికల ప్రచార జోరు



పులివెందుల **కదిలించే వార్త/ ఆగస్టు 04:** పులివెందుల నియోజకవర్గంలో జడ్పీటీసీ ఉపఎన్నికల ప్రచార జోరు ఎన్డీయే కూటమి అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి కూటమి నాయకులతో కలిసి ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం పులివెందుల మండల జడ్పీటీసీ ఉప ఎన్నిక ప్రచారంలో పులివెందుల మండలంలోని ఎర్రిపల్లె,తుమ్మలపల్లె గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ బీసీ సంక్షేమ, జౌళి శాఖ మంత్రి సవితమ్మ ,ప్రభుత్వ విప్ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి,కడపజిల్లా టీడీపీ అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి, పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి తో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన పులివెందుల మండల జడ్పీటీసీ అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్కఫైడ్ డైరెక్టర్ శశి భూషణ్ రెడ్డి , పులివెందుల నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కూటమి అభ్యర్థిని గెలిపించుకుందాం

## అతికారి దినేష్



రాజంపేట **కదిలించే వార్త/ ఆగస్టు 04:** అధిష్టానం ఆదేశాల మేరకు ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికలలో జనసేన పార్టీ పోటీ చేయడం లేదని, కూటమిలో భాగంగా మిత్రపక్షమైన తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని జనసేన నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా ఉండి గెలిపించుకోవాలని జనసేన పార్టీ రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జి అతికారి దినేష్ సోమవారం ఒక ప్రకటనలో పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కూటమి అభ్యర్థి విజయానికి జనసేన శ్రేణులు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. జనసేన పార్టీ పేరుతో ఎవరైనా అభ్యర్థులు పోటీలో ఉంటే వారికి, జనసేన పార్టీకి ఎటువంటి సంబంధం లేదని., అలాంటి వ్యక్తులపై పార్టీ క్రమశిక్షణ చర్యలు చేపడుతుందని హెచ్చరించారు. ఉప ఎన్నికలను ప్రతి ఒక్కరు ప్రతిష్టాత్మకంగా తీసుకుని కూటమి నిర్ణయించిన టిడిపి అభ్యర్థి విజయానికి కృషి చేయాలని కోరారు. ఫోటో రైటప్ : అతికారి దినేష్

# ఘనంగా నిత్యానంద రెడ్డి జన్మదిన వేడుకలు....

## వైఎస్ఆర్సిపి నగర అధ్యక్షురాలు బండి దీప్తి





కడప **కదిలించే వార్త/ ఆగస్టు 04:** కడప నగరం 18 డివిజన్ విశ్వనాథపురం లోని పోలేరమ్మ గుడి వద్ద వైసిపి నగర అధ్యక్షురాలు బండి దీప్తి ఆధ్వర్యంలో కడప నగర డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వైసిపి నాయకులు చిట్టిబాబు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. అలాగే 18వ డివిజన్ నిత్య యూత్ సింగిరి గారి నాగేంద్ర కుమార్ రెడ్డి వెంకటేష్ కన్నా పవన్ కుమార్ లు పెద్ద కేక్ కు కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి అభిమానులకు పంచిపెట్టారు. ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ఆ దేవుని ప్రార్థిస్తూ... ఈ కార్యక్రమంలో డివిజన్ అభిమానులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చిలెకంపల్లి జడ్పీ హై స్కూల్‌లో

# ఆర్వో త్రాగునీటి ప్లాంట్‌ను ప్రారంభించిన

## కడప రూరల్ డెవలప్‌మెంట్ ఫర్ యూత్ వెల్ఫేర్ సమితి



కడప **కదిలించే వార్త/ ఆగస్టు 04:** చిలెకంపల్లి గ్రామంలోని జడ్పీ హై స్కూల్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, సమితి కార్యదర్శి ఎస్. నజీర్ అహ్మద్ గారి పర్యవేక్షణలో కడప రూరల్ డెవలప్‌మెంట్ ఫర్ యూత్ వెల్ఫేర్ సమితి ఆధ్వర్యంలో ఆర్వో త్రాగునీటి ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఈ ప్లాంట్ ద్వారా శుద్ధమైన త్రాగునీరు అందుబాటులోకి రావడం వల్ల విద్యార్థులు నీటిమూలమైన వ్యాధుల నుంచి రక్షణ పొందగలుగుతున్నారు. సమితి ప్రతినిధులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు ఈ సహాయానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్రవ్యాప్తంగా మద్యపానం నిషేధం చేయాలి

## ఆర్ఎంపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల రమణయ్య



కడప **కదిలించే వార్త/ ఆగస్టు 04:** రాష్ట్రవ్యాప్తంగా మద్యపానం నిషేధం చేయాలని కడప జిల్లా డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు కి ఆర్ ఎం పి ఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల రమణయ్య ఇవ్వడం జరిగింది. సోమవారం ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మద్యం విచ్చలవిడిగా వీర్తైపాడుతోంది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంపాద సృష్టించి అభివృద్ధి చేస్తామని చెప్పి వాగ్దానం చేసింది ఇదేనా మీరు చేసేది అభివృద్ధి ఇంటికి ఇంటికి మద్య అందించడమే అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకొని నడుస్తుంది వాటర్ బాటిల్ దొరకనిచోట కూడా మందు బాటిల్ దొరుకుతా ఉన్నాది అత్యవసరానికి వేసుకునే టాబ్లెట్లు కూడా దొరకని చోట కూడా పిచ్చలవిడిగా మద్యం దొరుకుతా ఉన్నది మద్యం తాగి భార్యాభర్తలు కొట్లాడుకునే విడాకులు తీసుకుని అలాగే మద్యానికి బానిసరి విద్యార్థులు చదువుకు దూరమవుతున్న కూడా ఏమాత్రం పట్టించుకోకుండా కూటమి ప్రభుత్వం విచ్చలవిడిగా ఒక ఊరికే 10 15 బెల్టు షాపులు పర్మిషన్ ఇచ్చి సిండికేట్ నెంబర్ ని ప్రోత్సహిస్తూ అత్యవసరానికి దొరికే కిరాణా స్టోర్లలో లేని చోట కూడా బెల్టు షాప్స్ ఉన్నాయి ప్రభుత్వం సంపాద సృష్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాడు అనుకుంటే బెల్టు షాపులకు పర్మిషన్ ఇచ్చి సిండికేట్ నెంబర్లని ప్రోత్సహించు వారికి సంపాద సృష్టిస్తూ ప్రోత్సహిస్తుంది ఆంధ్రప్రదేశ్ మద్యం ప్రదేశ్ గా మారుస్తున్నటువంటి దౌర్భాగ్య పరిస్థితి చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తా ఉన్నారు. ఇప్పటికైనా మద్యపానం నిషేధం చేయకపోతే ఆర్ఎంపి పార్టీ తరపున రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికక్కడ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేశారు.

# రాముల గుడికి మైక్ సెట్ వితరణ

## మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్



పులివెందుల **కదిలించే వార్త/ ఆగస్టు 04:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగుడి పల్లె లోని రాముల గుడికి మైక్ సెట్ వితరణగా పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ఆలయ నిర్వాహకులు చేతికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో భక్తి పాటలు పెట్టేందుకు భజన కార్యక్రమాలు నిర్వహించేందుకు మైక్ సెట్ లేదని, ఆలయ నిర్వాహకులు వారి దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే ఆయన స్పందించి ఆ ఆలయానికి మైక్ సెట్ వితరణగా అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ పురుషోత్తం , కోళ్ళ భాస్కర్ , కో ఆప్షన్ చంద్ర మౌళి , సూరి , కృష్ణ మూర్తి మరియు ఎర్రగుడి పల్లె యూత్ తదితరులు గ్రామస్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రులను కలుసుకున్న గోవా గవర్నర్



రణస్థలం **కదిలించే వార్త/ ఆగస్టు 04:** గోవా గవర్నర్ గౌరవ శ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజు గారు కేంద్ర హెూం శాఖ మంత్రివర్యులు శ్రీ అమిత్ షా గారిని, కేంద్ర రక్షణ శాఖ మంత్రి వర్యులు శ్రీ రాజ్ నాథ్ సింగ్ గారిని వారి వారి క్యాంపు కార్యాలయంలో గవర్నర్ హెూదాలో తొలిసారిగా మర్యాదపూర్వకంగా కలిశారు. గౌరవ గవర్నర్ గారితో పాటు విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు. ముందుగా గోవా గవర్నర్ గౌరవ శ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజు గారు పార్లమెంటుని సందర్శించిన సందర్భంగా, టిడిపి పార్లమెంటరీ ఫ్లోర్ లీడర్ శ్రీ లావు శ్రీకృష్ణదేవరాయలు, సహచర ఎంపీల బృందంతో కలిసి విజయనగరం పార్లమెంట్ సభ్యులు శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు ,గవర్నర్ శ్రీ అశోక్ గజపతి రాజు గారికి ఘన స్వాగతం పలికి,పుష్పగుచ్ఛం ఇచ్చి దుస్సాల్వాతో సత్కరించారు.

# రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి

# గడచిన 50 సంవత్సరాల లో ఓటమి లేదు

## 40 సంవత్సరాలలో నియోజకవర్గ అభివృద్ధి వైయస్ కుటుంబం ద్వారానే



పులివెందుల **కదిలించే వార్త/ ఆగస్టు 04:** పులివెందుల నియోజకవర్గంలో వైయస్ కుటుంబం పొందినటువంటి మంచితనం ద్వారానే 50 సంవత్సరాల కాలంలో ఓటమి ఎరుగకుండా ముందుకెళ్తున్నారని, 40 సంవత్సరాల కాలంలో కేవలం రాజశేఖర్ రెడ్డి మరియు జగన్మోహన్ రెడ్డిలు అధికారం ద్వారానే పులివెందుల నియోజకవర్గంలో అభివృద్ధి సాధ్యమైందని వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల్లోని స్థానిక క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేవలం పులివెందుల ప్రాంత రూరల్ మండలానికి సంబంధించి ఒక సంవత్సర కాలానికి జరుగుతున్నటువంటి జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి అత్యధిక ప్రాధాన్య పిలుస్తున్నారని గతంలో సాంప్రదాయాలను పరిశీలిస్తే మరణించిన కుటుంబం నుండే అభ్యర్థిని నిలిపే సాంప్రదాయానికి టిడిపి వారు తిలోదకాలు ఇస్తూ నామమాత్రమైన బలం ఉన్నచోట ధన బలం మరియు పోలీసు బలగాలతో విజయానికి ప్రయత్నిస్తున్నారని, కేవలం జగన్మోహన్ రెడ్డి నాయకత్వానికి మరియు పాలనను నమ్మి ముందుకు వెళ్తున్నామని, ప్రజాస్వామ్యానికి అనుకూలంగా ప్రజలే ఓట్లు వేయగలిగిన పరిస్థితి ఈ మండలంలో ఉంటే మూడు నుంచి నాలుగు వేల ఓట్లలో మెజారిటీతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని కానీ దానికి విరుద్ధంగా ధనాన్ని ఖర్చు చేసి, దౌర్జన్యం సృష్టించి, పోలీసులను ఉపయోగించి విజయాన్ని అందుకోవాలని ప్రయత్నిస్తున్నారని, ఏది ఏమైనప్పటికీ రాజకీయ పరిజ్ఞానం కలిగి వివేకంతో విశ్వాసంతో నమ్మిన తన ప్రజా నాయకుడి పై నమ్మకంతో డబ్బుకు అమ్ముడుపోకుండా ఓటు హక్కును వినియోగించుకుంటారని, పులివెందుల ప్రజలకు చంద్రబాబు నాయుడు నీచపు నాయకత్వానికి జరుగుతున్నటువంటి పోటీని ప్రజలు అవగతం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అలికో దివ్యాంగుల స్క్రీనింగ్ శిబిరం విజయవంతం.





పులివెందుల **కదిలించే వార్త/ ఆగస్టు 04:** భారత కృత్రిమఅవయవాల తయారీసంస్థ (అలింకో) సహకారంతో పులివెందుల మున్సిపాలిటీ రూరల్ మరియు వేములమండల పరిధిలోని దివ్యాంగులకు అవసరమైన సహాయపరికరాల స్క్రీనింగ్ శిబిరం పట్టణంలోని నాలుగురోడ్ల గాంధీసర్కిల్ సమీపంలోగల అహోబిలపురం ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. మూడుచక్రాల సైకిళ్లు, వీల్ చైర్లు, బ్యాటరీ సైకిళ్లు, శ్రవణయంత్రాలు, చేతికర్రలు, వాకర్స్ తదితర ఉపకరణాల కొరకు జరిగిన స్క్రీనింగ్ శిబిరంలో అర్హులైన వికలాంగులను గుర్తించి, వారివైకల్యశాతం ఆధారంగా, వారికి అవసరమైన వివిధ సహాయపరికరాలను నమోదు చేయడం జరిగింది. అర్హత పొందిన దివ్యాంగులందరికీ త్వరలో నిర్వహించే పంపిణీ శిబిరంలో ఉపకరణాలను అందించడం జరుగుతుందని, పులివెందుల వైద్య శిబిరానికి 300 మందికి పైగా దివ్యాంగులు హాజరై వైద్య పరీక్షలు పూర్తి చేసుకున్నారని, వారందరికీ అతి త్వరలో సహాయ పరికరాలు అందించబడతాయని కడప జిల్లా వికలాంగుల సంక్షేమశాఖ పునరావాసఅధికారి మారెళ్ళ శ్రీకాంత్ తెలిపారు.ఈకార్యక్రమంలో అలింకో వైద్య నిపుణులు డాక్టర్ శివ ఆశిష్ పట్నాయక్, డాక్టర్ అన్షుశుక్లా, వికలాంగులశాఖ అధికారి శ్రీకాంత్, వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, పులివెందుల, వేముల భవిత స్కూలు రిసోర్సు ఉపాధ్యాయులు ప్రకాశమ్మ, స్వాతి, కరుణాకర్, మాధవి, వివిధ సచివాలయాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 21వ తేదీ జరుగు

# రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి ఆర్ఎంపిఐ

## ఆర్.ఎం.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల రమణయ్య



కడప**కదిలించే వార్త/ ఆగస్టు 04:** ఈనెల 21వ తేదీ జరుగు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆర్ఎంపి ఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల రమణయ్య అన్నారు. సోమవారం ఈ సందర్భంగా రవీంద్ర నగర్ రెవల్యూషనరీ మార్క్సిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్ఎంపీఐ) కార్యాలయంలో కరపత్రాలు విడుదల చేయడం జరిగినది. అనంతరం ఆర్ఎంపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల రమణయ్య మాట్లాడుతూ దేశం లో ఉన్నటువంటి కేంద్ర ప్రభుత్వం కగారు పేరుతో దళితులను ఆదివాసుల్ని చంపడం దుర్మార్గం ఆదివాసుల సౌకర్యం ఏర్పరచకుండా నక్సలైట్లని ముద్ర వేసి చంపడం అన్యాయకరమని ఆవేదన వ్యక్తం చేశారు దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా అప్పగిస్తుంటే అర్బన్ నక్సలైట్లు అనడం విడ్డూరం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కదారి పట్టించే విధంగా కక్ష సాధింపు చర్యలకు చేస్తూ ప్రజలను భయ ప్రాంతులకు గురి చేయడం విచ్చలవిడిగా మధ్య అమ్మకాన్ని ప్రోత్సహిస్తూ బెల్ట్ షాపులు వీధికి ఒకటి పెడుతూ సిండికేట్ మిమ్మల్ని ప్రోత్సహిస్తూ నడుచుకోవడం అన్యాయకరమని మహిళలను విద్యార్థులను హత్యా ప్రయత్నాలకు ప్రోత్సహిస్తూ కట్టడి చేయవలసిన కూటమి ప్రభుత్వం ఎక్కడ ఏం జరగలేదన్నట్టుగా కాల్ మనీ ప్రైవేట్ వడ్డీ వ్యాపారస్తుల ఆగడాల ఉంటే చూసి చూడనట్టు ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు వ్యవహరించడం సిగ్గులేదా అన్నట్లుగా 2014లో తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చినటువంటి టిక్కో ఇళ్లను ఇప్పటికి కూడా లబ్దదారులకు ఈకపోవడం అన్యాయకరమని ఇప్పటికైనా ఈ ప్రభుత్వం రాష్ట్రంలో ఇల్లు లేని పేదల పేద ప్రజలందరికీ ఇంటి స్థలం ఇచ్చి ఇల్లులు కట్టించి ఇవ్వాలని రాబోయే రోజులలో టిక్కో ఇల్లులు ఇస్తామంటే రాష్ట్రవ్యాప్తంగా ఆర్ఎంపిఐ పార్టీ ఆధ్వర్యంలో అడ్డుకుంటామని డిమాండ్ చేశారు విద్యారంగ సమస్యలు పరిష్కరించలేక ఈ కూటమి ప్రభుత్వం విద్యార్థి సంఘాలను కాలేజీ స్కూల్లలోకి పోకుండా అడ్డు కట్టడం అన్యాయమని అలాగే ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడంలో విప్లవం అయ్యిందని కడప జిల్లా ఉక్కు పరిశ్రమ శిలా పరిమితానికే పరిమితం చేస్తున్న ముఖ్యమంత్రిలను రాష్ట్రవ్యాప్తంగా ఆర్ఎంపీ పార్టీ తరపున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని 21వ తేదీ జరిగే సదస్సులో తీర్మానాల ప్రయోజనాలు ప్రవేశపెట్టి కూటమి హామీల అమలు కోసం పోరాటాలు చేస్తామని 21వ తేదీ జరుగు సదస్సులో ప్రజలు విద్యావేత్తలు మేధావులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి పార్టీ నాయకులు అబ్దుల్ ఆలం నాగరాజు, ప్రతిభా, భారతి, రమేష్, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నగర ప్రజలకు అందుబాటులోకి..

# డాక్టర్ రామ్స్ డెంటల్ కేర్



కడప **కదిలించే వార్త/ ఆగస్టు 04:** అన్ని రకాల దంత సమస్యలకు డాక్టర్ రామ్స్ డెంటల్ కేర్ ద్వారా పరిష్కారం లభించనుంది. అత్యాధునిక పరికరాలు, సౌక ర్యాలతో కూడిన డెంటల్ కేర్ నగర ప్రజలకు అందు బాటులోకి వచ్చింది. దంత వైద్యంలో అపార అనుభవం కలిగిన సీనియర్ కన్సల్టెంట్, ఆర్థో డాంటిస్ట్ డాక్టర్ రామమోహన్రెడ్డి నేతృత్వంలో రాజీవ్ మార్గ్ లోని విమార్ట్ ఎదురుగా డాక్టర్ రామ్స్ డెంటల్కేర్ ఈరోజు లాంఛనంగా పూజా కార్యక్రమాల మధ్య డాక్టర్ రామమోహన్రెడ్డి, బి.రేణుక దంపతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కందుల విద్యాసంస్థల అధినేత చంద్ర ఓబుల్ రెడ్డి నాని హాజరయ్యారు ఈ ప్రారంభోత్సవానికి బంధుమిత్రులు,శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు, పలువురు దంత వైద్యులు ప్రారంభోత్సవంలో పాల్గొని డాక్టర్ రామ మోహన్రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఎత్తు, వంకర పళ్లుతో బాధపడేవారికి శాశ్వతంగా పరిష్కారంతో పాటు దంత సమస్యలకు సంబంధించి మోస్ట్ రీసెంట్ అడ్వాన్స్ పాటు అన్ని అత్యాధునిక పరికరాలతో కూడిన నాణ్యమైన దంత వైద్యం అందించడం తమ ప్రత్యేకత అన్నారు. ఈ అవకాశాన్ని నగర ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# సేవ్ ఆర్ డి టి ఎఫ్ సి ఆర్ ను అమలు పరచండి.



పామిడి **కదిలించే వార్త/ ఆగస్టు 04:** కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీ కి మూడు సంవత్సరాల క్రితం ఎఫ్. సి. ఆర్. ఏ.ను రద్దు చేసింది. ఆర్డీటీ బ్యాంకు అకౌంట్స్ సీజ్ చేసింది. విదేశీ నిధులతో ఆర్టీటీ 55 సంవత్సరాలుగా ఉమ్మడి అంతపురము జిల్లాలోనే గాక రాయలసీమ ప్రాంతంలోని కర్నూలు జిల్లాతో సహా మన జిల్లాలోని 63 మండలాలలో గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు అనేక సేవలు అందిస్తున్న ఏకైక సంస్థ. పేద ప్రజలకు 87,000 ఇండ్ల నిర్మాణం చేసింది. 55,000 బాత్ రూమ్ లు, టాయిలెట్ లు నిర్మాణం చేసింది. 5,135 చెక్ డామ్స్ నిర్మాణం చేసింది. కళ్యాణదుర్గం, కణేకల్లు, బత్తలపల్లి హాస్పిటల్స్ నిర్మాణం చేసి ప్రతి ఏడాది 8,50,000/- మందికి ఉచితంగా వైద్యం అందిస్తున్నది. 60,000/- మందికి సర్జరీలు చేస్తోంది. 3,500 గ్రామాలు, 3,000 మంది ఉద్యోగులు తో 4,50,000 కుటుంబాలకు సేవలు అందిస్తున్నది. కోటి తొమ్మిది లక్షల పండ్ల మొక్కలు పంపిణీ చేసింది. 1,10,000/- ఎకరాలు లో డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింకర్ల పరికరాలు రైతులకు ఉచితంగా పంపిణీ చేసింది. 37,000 రైతులకు సహాయం చేసింది. 43,000 సైకిల్లు బాలికలకు ఉచితంగా పంపిణీ చేసింది. వికలాంగులకు 1,800/- మందికి పంపిణి చేసింది.మూడు పాఠశాలలు నిర్మించి వారికి విద్యా, వైద్యం, వసతి సౌకర్యాలు కల్పించారు. వేలాది మంది వికలాంగులకు ఉపాధి కల్పన, వివిధ రంగాల్లో స్థిరపడే అవకాశాలు కల్పించింది. వేలాది పేద కుటుంబాలకు మేకలు, గొర్రెలు, ఆవులు, గేదెలు పంపిణీ చేసారు. వేలాదిమంది రైతులకు బావులు త్రవించినది అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్డిటి సంస్థ యొక్క అభిమానులు లబ్ధిదారులు శ్రేణులు పాల్గొని మండల తాసిల్దారుకు వినతి పత్రం ఇచ్చారు.



# ఈ ఏడాది జూన్ నెల ఉమ్మడి జిల్లాలో మృతి చెందిన ముగ్గురు హెూంగార్డుల కుటుంబాలకు ఆర్థిక సాయం

జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ చేతుల మీదుగా రూ. 5,31,200/- ల చెక్కులు అందజేత

వితరణగా ఒక్క రోజు వేతనాన్ని అందజేసిన ఉమ్మడి జిల్లా హెూంగార్డులకు అభినందనలు తెలియజేసిన జిల్లా ఎస్పీ







అనంతపురం క్రైం, **కదిలించే వార్త/ ఆగస్టు 04:** ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఈ ఏడాది జూన్ నెలలో వేర్వేరుగా అనారోగ్యంతో మృతి చెందిన ముగ్గురు హెూంగార్డులకు జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ సోమవారం ఆర్థిక సాయం అందించారు. అనంతపురం జిల్లాలో పని చేస్తూ మరణించిన లక్ష్మిరెడ్డి కుటుంబానికి తోటి హెూంగార్డులు నుంచి ఒకరోజు వేతనం రూ. 5,11,200/- గవర్నమెంట్ నుంచి బరియల్ చార్జెస్ కింద రూ. 10 వేలు.. శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన హెూంగార్డు బి తిరుపాల్ నాయక్ కుటుంబానికి గవర్నమెంట్ నుంచి బరియల్ చార్జెస్ కింద రూ 10 వేలు ... శ్రీసత్యసాయి జిల్లా హెూంగార్డుగా పని చేస్తూ చనిపోయిన నరసింహులు కుటుంబానికి రూ. 10 వేలు గవర్నమెంట్ నుంచి బరియల్ చార్జెస్ కింద ఆర్థిక సాయం అందించారు. జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఈ మొత్తాన్ని చెక్కుల రూపంలో జిల్లా పోలీసు కార్యాలయంలోని తన ఛేంబర్లో శుక్రవారం అందజేశారు. ఈ డబ్బును వృథా చేసుకోకుండా పిల్లల/కుటుంబ అభివృద్ధికి వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు. ఉమ్మడి జిల్లా హెూంగార్డులు తమ గౌరవ వేతనంలో ఒక రోజు వేతనాన్ని ఇలా మృతిచెందిన సహచర హెూంగార్డు కుటుంబాలకు అందజేయడం అభినందనీయమని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వర్ రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు పవన్ కుమార్, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, వృద్ధుల ఫిర్యాదులను ప్రాధాన్యతగా సకాలంలో పరిష్కారం చూపండి

జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్

జిల్లా పోలీసు కార్యాలయం " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కు 83 పిటీషన్లు



అనంతపురం క్రైం, **కదిలించే వార్త/ ఆగస్టు 04:** మహిళలు, వృద్ధుల ఫిర్యాదులను ప్రాధాన్యతగా గుర్తించి సకాలంలో పరిష్కారం చూపాలని శ్రీ పి.జగదీష్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పోలీసు కార్యాలయం " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" ()లో జిల్లా ఎస్పీ 83 పిటీషన్లు స్వీకరించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలో ఈరోజు కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా నలమూలల నుండి ప్రజలు విచ్చేసి తమ సమస్యలపై స్వేచ్ఛగా పిటీషన్లు అందజేశారు. ఎస్పీ గారు పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. కుటుంబ కలహాలు, భార్యాభర్తల గొడవలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈకార్యక్రమంలో మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషాలు పాల్గొని పిటీషన్లు చూశారు.



# నీరుకుళ్ళలో తల్లిపాల వారోత్సవాలు




ఆత్మకూర్/ **కదిలించే వార్త/ ఆగస్టు 04:** ప్రభుత్వ ఆదేశాల మేరకు తల్లిపాల వారోత్సవాలు నీరుకుళ్ళలో నిర్వహించారు. తల్లిపాల ప్రాముఖ్యతపై సరైన అవగాహన లేకపోవడంతో కుటుంబ పరిస్థితుల కారణంగా తల్లులు తమ పిల్లలకు తల్లిపాలను సక్రమంగా అందించడం లేదు. ఫలితంగా పిల్లలకు సరైన పోషకాలు అందక వ్యాధుల బారిన పడుతున్నారు. గుర్తించిన ప్రభుత్వం తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు ప్రతి ఏటా తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తోంది. మహిళా శిశు సంక్షేమ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారోత్సవాల్లో అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎం, మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పిటీషన్ పై జిల్లా పోలీసు ఉన్నతాధికారులు స్పందించినా ఆత్మహత్యా ప్రయత్నం చేసిన ఆటో డ్రైవర్

తన అవసరాలకు చేసుకున్న అప్పులు తీర్చుకోలేక బెదిరింపు ధోరణితో ఈ అఘాయిత్యానికి యత్నించినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడి

అనంతపురం టూటౌన్ సి.ఐ శ్రీకాంత్ యాదవ్



అనంతపురం క్రైం, **కదిలించే వార్త/ ఆగస్టు 04:** బుక్కరాయసముద్రం మండలం రెడ్డిపల్లికి చెందిన ఆటో డ్రైవర్ బాలకృష్ణ స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమానికి సోమవారం ఉదయం వెళ్లారు తనకు అప్పులు అధికంగా ఉన్నాయని... ఋణదాతలు కట్టమని వేదిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పిటీషన్ అందజేశారు సదరు పిటీషన్ పై తగు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచిస్తు బుక్కరాయ సముద్రం సి.ఐ కు మహిళా డీఎస్పీ మహబూబ్ బాషా లిఖితపూర్వక ఆదేశాలు జారీ చేశారు లోనే ...రుణదాతలను పిలిపించి అక్కడికక్కడే పరిష్కారం చేయాలని బాలకృష్ణ డిమాండ్ చేయడమే కాకుండా బెదిరింపు ధోరణితో పథకం ప్రకారం వెంట తెచ్చుకున్న పెట్రోల్ శరీరంపై చల్లుకుని డిపిఓ ఆవరణలో ఆత్మహత్యాయత్నం చేశాడు అక్కడే వివిధ విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది గమనించి అతనిని అడ్డుకుని సురక్షితం చేశారు ఎలాంటి సమస్యకైనా పరిష్కారం ఉంటుందని... చట్టపరిధిలో మాత్రమే పరిష్కరించుకోవడానికి ప్రయత్నం చేయాలని సి.ఐ సూచించారు. ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన బాలకృష్ణపై కేసు నమోదు చేశామన్నారు.

# అన్ని పోలింగ్ కేంద్రాలలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశా

ఆర్డిఓ



పులివెందుల**కదిలించే వార్త/ ఆగస్టు 04:** జడ్పిటిసి ఎన్నికల నేపథ్యంలో .. పులివెందులలో మినీ సెక్రటేరియట్ లో ఎన్నికలకు సంబంధి అన్నిశాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఆర్డీవో చిన్నయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి అన్ని పోలింగ్ కేంద్రాలలో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశామన్నారు. ఎప్పటికప్పుడు అధికారుల పరిరక్షణ ఉంటుందన్నారు.

# జిల్లాలో ఈనెల 4 నుంచి 13వ తేదీ వరకు నేషనల్ లెవెల్ మానిటర్ టీం పర్యటన

కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నేషనల్ లెవెల్ మానిటర్ టీంకి ఆయా శాఖల అధికారులు అవసరమైన సహకారం అందించాలి

ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

అనంతపురం,**కదిలించే వార్త/ ఆగస్టు 04:** జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాలను పర్యవేక్షించేందుకు వచ్చిన కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నేషనల్ లెవెల్ మానిటర్ టీంకి ఆయా శాఖల అధికారులు అవసరమైన సహకారం అందించాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ఉన్న ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల పర్యవేక్షణ కోసం వచ్చిన కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నేషనల్ లెవెల్ మానిటర్ టీం అధికారులు, డ్వామా, సంబంధిత శాఖల అధికారులతో ఇంచార్జి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 4వ తేదీ నుంచి 13వ తేదీ వరకు కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నేషనల్ లెవెల్ మానిటర్ టీం పర్యటన చేయనుందని తెలిపారు. నేషనల్ లెవెల్ మానిటర్ టీంకి క్షేత్రస్థాయిలో అవసరమైన వివరాలను ఆయా శాఖల అధికారులు అందజేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల పరిధిలో జరిగిన కార్యక్రమాలకు సంబంధించి లబ్ధిదారులతో మాట్లాడి విజయగాథల వివరాలను వారికి తెలపాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు, మండల, గ్రామ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకొని జాతీయస్థాయి మానిటర్ టీంకి సహకారం అందించాలన్నారు. జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన (గ్రామీన్), జాతీయ సామాజిక సహాయక కార్యక్రమం దయాల్ అంతోదయ యోజన - ప్రధానమంత్రి గ్రామ సరోవరం పథకం , పార్లమెంట్ ఆదర్శ గ్రామ యోజన , ప్రధానమంత్రి వ్యవసాయ సంజయ్ పథకం వాటర్ షెడ్ అభివృద్ధి , డిజిటల్ ఇండియా భూ రికార్డుల ఆధునీకరణ కార్యక్రమం దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన, గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థలు, గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన సాంకేతిక పరిజ్ఞానంతో గ్రామాల సర్వే మరియు మ్యాపింగ్ పథకాలను నేషనల్ లెవెల్ మానిటర్ టీం పర్యవేక్షణ చేయనుందని తెలిపారు. ఈనెల 13వ తేదీన జిల్లాలో పర్యటన ముగించుకుని క్షేత్రస్థాయిలో వారు గమనించిన విషయాలు, అంశాల గురించి ఇంచార్జి జిల్లా కలెక్టర్ కి తెలియజేస్తారు. ఈ సమావేశంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నేషనల్ లెవెల్ మానిటర్ టీం రీసెర్చ్ ఆఫీసర్ డా.జి.సాంబశివరావు, అసిస్టెంట్ రీసెర్చ్ ఆఫీసర్ సబ్బతి నవ్య, డ్వామా పిడి సలీం బాషా, జెడ్పి సీఈవో శివశంకర్, డిపిఓ నాగరాజు నాయుడు, హౌసింగ్ పీడి శైలజ, డిఆర్డిఏ ఎపిడిలు గంగాధర్, సత్యనారాయణ, సర్వే ఏడి రూప్లా నాయక్, తదితరులు పాల్గొన్నారు.






# తల్లిపాలతోనే ఆరోగ్యం

- అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవం

డా. కె. మౌనిక రెడ్డి

కన్సల్టెంట్ పీడియాట్రిక్స్ నియోనాటాలజిస్ట్

కిమ్స్ సవీర, అనంతపురం



అనంతపురం వైద్యం, **కదిలించే వార్త/ ఆగస్టు 04:** తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం. ఎన్నో పోషకాలు ఉన్న ఈ పాలు పసిపిల్లల్ని చాలా ఆరోగ్య సమస్యల నుంచి రక్షించడంలో తోడ్పడతాయి. అయితే గత కొంత కాలంగా తల్లులు తమ పిల్లలకు పాలు ఇవ్వకపోవడం అనే ట్రెండ్ రోజురోజుకూ పెరుగుతోంది. అప్పుడే తల్లయిన వాళ్ళలో దాదాపు 30 శాతం మంది మహిళలు ఏదో ఒక కారణం వల్ల తల్లిపాలు ఇవ్వడం లేదు. గత రెండు మూడేళ్లుగా ఇలాంటి మహిళల సంఖ్య వేగంగా పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ తీసుకున్న ఆహారం తేలిగ్గా, సులభంగా జీర్ణం కావడానికి తల్లిపాలే సరైనవి. ఈ తల్లిపాల ద్వారానే బిడ్డకు కొవ్వులు, కార్బోహైడ్రేట్లు, ఫైబర్, ప్రోటీన్లు, మిటమిన్లు, మినరల్స్, ఐరన్, మెగ్నీషియం, కాల్షియం అందుతాయి. అంతేకాదు.. వాటిలో ఎలాంటి హానికరమైన సూక్ష్మక్రిములు ఉండవు. కాబట్టి వీటిని తీసుకున్న పిల్లలు సురక్షితంగా, ఆరోగ్యంగా ఎదుగుతారు. తల్లిపాలు తాగి పెరిగిన పిల్లల మెదడు చురుగ్గా పని చేస్తుందని, అలాంటి వారు చదువులో బాగా రాణిస్తారని పలు పరిశోధనల్లో వెల్లడైంది. బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత నాలుగు నుంచి 5 రోజులపాటూ తల్లి వక్షోజాల్లో ఉత్పత్తయ్యే పాలను 'ముర్రు పాలు' అంటారు. ఇవి పాపాయికి ఎలాంటి అలర్జీ, ఇన్ఫెక్షన్లు సోకకుండా కాపాడతాయి. అలాగే ఈ పాలు బిడ్డ జీర్ణవ్యవస్థకు ఎలాంటి హాని కాలగనివ్వవు. రోగనిరోధక శక్తిని పెంచుతాయి. అంతే కాదు ఎదిగే బిడ్డ వయసుకు తగ్గ బరువు ఉండేలా చూడడంలోనూ తల్లిపాలు కీలకపాత్ర పోషిస్తాయి. కేవలం చిన్నప్పుడే కాదు.. పెద్దయ్యాక కూడా అధిక బరువు, స్థూలకాయం.. వంటి సమస్యల బారిన పడకుండా కూడా కాపాడతాయి. తల్లిపాలు ఇవ్వడం వల్ల బిడ్డతో పాటు తల్లికి అనేక రకాల ప్రయోజనాలు ఉంటాయి. గర్భస్థ సమయంలో పెరిగిన బరువు తగ్గడం, రొమ్ము క్యాన్సర్ బారిన పడకుండా ఉండడంతో పాటు అనేక రకాల ప్రయోజనాలకు కూడా తల్లి పొందుతుంది. బిడ్డకు ఆరు నెలల వయసొచ్చే వరకు తల్లిపాలే సంపూర్ణ ఆహారం. అయితే ఆరు నెలలు దాటిన తర్వాత చాలామంది పిల్లలకు ఘనాహారం ఇవ్వటం ప్రారంభిస్తారు. ఈ క్రమంలో తల్లిపాలు ఇవ్వడం ఆపేస్తుంటారు. దీని ఫలితంగా పిల్లలకు అన్ని రకాల పోషకాలు అందకుండా పోయే అవకాశం ఉంది. కాబట్టి ఆరు నెలలు దాటిన తర్వాత కూడా పిల్లలకు ఘనాహారంతో పాటు మధ్యమధ్యలో తల్లిపాలు కూడా ఇవ్వడం మంచిది. కనీసం సంవత్సరం వరకైనా వీటిని కొనసాగించడం బిడ్డకే కాదు తల్లికి కూడా శ్రేయస్కరం.

# పులివెందుల జడ్పిటిసి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి .

ఎర్రిపల్లె గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత





పులివెందుల నియోజకవర్గం, **కదిలించే వార్త/ ఆగస్టు 04:** పులివెందుల నియోజకవర్గం పులివెందుల మండలం ఎన్డీఏ కూటమి జడ్పిటిసి అభ్యర్థిగా మారెడ్డి లతా రెడ్డి గారిని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని మంత్రి సవితమ్మ ప్రజలను కోరారు. పులివెందుల మండలం ఎర్రిపల్లె గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గ ఇన్చార్జి బీటెక్ రవి ,ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి ,జెడ్పిటిసి అభ్యర్థి లతా రెడ్డి గారితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించిన మంత్రి సవితమ్మ గారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలోనే కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలంటే కూటమి అభ్యర్థిగా లతా రెడ్డి గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# జిల్లా పోలీస్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ స్టడీ సెంటర్ డిజిటల్ లైబ్రరీ లో ప్రిపేర్ అయి కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన 23 మందిని సన్మానించిన జిల్లా ఎస్పీజగదీష్



అనంతపురం **కదిలించే వార్త/ ఆగస్టు 04:** నిరుద్యోగ అభ్యర్థులకు చేయూత అందించేందుకు జిల్లా పోలీస్ శాఖ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ స్టడీ సెంటర్ డిజిటల్ లైబ్రరీ నిర్వహించిన విషయం తెలిసిందే సదరు లైబ్రరీలో... ప్రిపేర్ అయిన వారిలో 23 మంది అభ్యర్థులకు ఇటీవల వెలువడిన ఫలితాలలో కానిస్టేబుల్ ఉద్యోగాలు వచ్చాయి... ఇందులో 13 మందికి సివిల్, 10 మందికి ఏపీఎస్పీ విభాగాలలో కానిస్టేబుల్ ఉద్యోగాలు వచ్చాయి వీరందర్నీ ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలోని తన ఛేంబర్ కు పిలిపించి 23 మందిని శాలువాకప్పి సన్మానించారు. వీరిలో పోలీసు పిల్లలు, రైతు బిడ్డలు ఉన్నారు. కానిస్టేబుల్ అర్హత పరీక్షలకు కాంపిటేటివ్ ఎగ్జామ్స్ స్టడీ సెంటర్ డిజిటల్ లైబ్రరీ ఎలా ఉపయోగపడింది... ఈవెంట్స్ కోసం జిల్లా పోలీసుశాఖ ఉచితంగా ఇచ్చిన తర్ఫీదు ఎలా దోహదపడిందో ఎస్పీ గారు అడిగి తెలుసుకున్నారు. విజేతలకు అభినందనలు తెలియజేశారు తమకు కానిస్టేబుల్ ఉద్యోగాలు రావడానికి సహాయపడిన జిల్లా ఎస్పీ గారికి కూడా ఉద్యోగాలు సాధించిన 23 మంది అభ్యర్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో స్పెషల్ బ్రాంచి సి.ఐ క్రాంతికుమార్ పాల్గొన్నారు.

# ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సేవల విస్తరణ

సత్యకుమార్ యాదవ్ దూరదృష్టితో ఆరోగ్య రంగం దూసుకెళ్తోంది.

అధునాతన వైద్య సదుపాయాలతో ప్రజలకు ఉచిత సేవలు.

హరీష్ బాబు.



ధర్మవరం, **కదిలించే వార్త/ ఆగస్టు 04:** ధర్మవరం పోతుకుంట రోడ్ వద్ద గల ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్లో అత్యాధునిక వైద్య సదుపాయాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నేతృత్వంలో గత సంవత్సరం 5 పడకలతో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించామని, రోగుల సంఖ్య పెరుగుతున్న దృష్ట్యా ఒక్క సంవత్సరంలోనే మరో 5 పడకల మిషన్లను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేసి సేవలు ప్రారంభించామని తెలిపారు. ఈరోజు హరీష్ బాబు ఆసుపత్రికి ప్రత్యేకంగా పర్యటించి నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్ యంత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంతకుముందు ప్రైవేట్ ఆసుపత్రులకు లేదా దూర ప్రాంతాలకు వెళ్లి వేల రూపాయలు ఖర్చు చేయాల్సి వచ్చేది. ఇప్పుడు ప్రభుత్వ ఆసుపత్రిలోనే నాణ్యమైన డయాలసిస్ సేవలు పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉన్నాయి, అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని ప్రాధాన్యంగా తీసుకొని పట్టణాలతో పాటు పల్లెల్లో కూడా అత్యవసర వైద్య సదుపాయాలను విస్తరించే దిశగా పలు చర్యలు తీసుకుంటున్నదని హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ కేంద్రం ద్వారా అనేకమంది పేద, మధ్యతరగతి, కిడ్నీ రోగులకు పెద్ద ఊరట లభిస్తోందన్నారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునికీకరిస్తూ, సాధారణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు మరియు మంత్రి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు పనులని పరిశీలించిన మంత్రి సవిత





పెనుగొండ **కదిలించే వార్త/ ఆగస్టు 04:** సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండల కేంద్రంలో సింగిరెడ్డిపల్లి క్రాస్ నుండి బస్టాండ్ వరకు 80 లక్షల రూపాయల నిధులతో నిర్మాణం జరుగుతున్న సీసీ రోడ్డు పనులని స్థానిక నాయకులు కార్యకర్తలతో కలసి పరిశీలించిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత.

# మలేరియా, డెంగి నివారణకు చర్యలు చేపట్టండి : సమీక్షా సమావేశంలో జిల్లా మలేరియా అధికారి ఓబులు




అనంతపురం వైద్యం, **కదిలించే వార్త/ ఆగస్టు 04:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నందు జిల్లా మలేరియా అధికారి డా.ఓబులు ఆధ్వర్యం లో ఉమ్మడి అనంతపురం జిల్లా మలేరియా సబ్ యూనిట్ అధికారుల సమీక్షా సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో డా. ఓబులు మాట్లాడుతూ మలేరియా డెంగీ వ్యాధులు ప్రబలకుండా సబ్ యూనిట్ అధికారులు ప్రతి గ్రామాన్ని సందర్శించి తగిన నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మలేరియా వ్యాధి నివారణకు మిలాథియాన్ డబ్ల్యు డి పి 25% అనే మందును ఐ ఆర్ ఎస్ (ఇంటి లోపల (స్ప్రేయింగ్) నిర్ణయించిన గ్రామాల యందు పిచికారి చేయించాలని తెలిపారు. దోమ కాటు ద్వారా సంభవించే వ్యాధుల నివారణకు మంచినీటి కుంటల యందు దోమ లార్వాలను తిని వాటి వల్ల వచ్చే జబ్బులను నియంత్రించే గంబూజియా చేపలను నీటి నిల్వలలో విడుదల చేయాలని ఆదేశించారు. అదేవిధంగా మునిసిపాలిటీలు, కార్పొరేషన్లలో ఉండే ప్రైవేటు ఆసుపత్రులను సందర్శించి మలేరియా వ్యాధి నిర్ధారణకు సేకరించే రక్త నమూనాల వివరాలను ఏఎన్ఎం మరియు హెల్త్ అసిస్టెంట్ ల ద్వారా సేకరించి వాటిని ఐ హెచ్ ఐ పి యాప్ నందు నమోదు చేయించాలని తెలియజేశారు. ఈ సీజన్ నందు మలేరియా, డెంగీ ప్రబలకుండా ఫ్రైడే డ్రై డే, వెక్టార్ కంట్రోల్ హైజిన్ వంటి కార్యక్రమాలను సక్రమంగా నిర్వహిస్తూ దోమ నివారణ చర్యలను గురించి ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా వారు దోమకాటుకు గురి కాకుండా ఆరోగ్య విద్య అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో గిరిధర్ రెడ్డి, లక్ష్మానాయక్, ఉమ్మడి జిల్లాల సబ్ యూనిట్ అధికారులు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.



# జిల్లా కమిటీ సమావేశం ఏర్పాటు



అనంతపురం **కదిలించే వార్త/ ఆగస్టు 04:** ఏపీ తెలుగు నాడు మెడికల్ అండ్ హెల్త్ రాష్ట్ర అధ్యక్షులు ఎం. నాగరాజు అనంతపురము జిల్లాకు చేసిన సందర్భంగా స్థానిక శ్రీనివాసనగర్ నందు ఉన్న యూనియన్ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ పలు అంశాలపై రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. వైద్య ఆరోగ్యశాఖలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఉద్యోగులకు సంబంధించి 12వ పిఆర్సి కమిటీని వెంటనే నియమించి 90 శాతం %×=% ప్రకటించాలని డిమాండ్ చేయడం జరిగినది. ఉద్యోగులు బకాయిలు విడతల వారీగా చెల్లించాలని పెండింగ్ లో ఉన్న డి .ఏ లు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా వైద్య ఆరోగ్యశాఖలో గత ప్రభుత్వం తీసుకొని వచ్చిన 143 జీవో ని వెంటనే రద్దు చేయాలని సీనియర్ ఏఎన్ఎంల రీ డిప్లయ్మెంట్ రద్దుచేసి యధా స్థానాలకు పంపాలని, వారి కి ఏఎన్ఎం నుండి జిఎన్ఎమ్ ప్రమోషన్లను కల్పించి 115 జీవో ని అమలు చేయాలని, క్షేత్రస్థాయి సిబ్బందికి %ఖీూ% రెగ్యులర్ గా చెల్లించేటట్లు ఉత్తర్వులు ఇవ్వాలని .మరియు 2024లో రెగ్యులర్ అయిన ఎం. పి .హెచ్ .ఎ (మగ) వారికి ప్రొహిబిషన్ పిరియడ్ రెండు సంవత్సరాలకు తగ్గించి సూపర్వైజర్ ప్రమోషన్లను కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయి సిబ్బందికి ముఖ హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు డి.మల్లికార్జున జిల్లా ప్రధాన కార్యదర్శి పైడి మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు నాగ శంకర్, కార్యవర్గ సభ్యులు ప్రకాష్, పుల్లా కిరణ్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## గోరంట్ల టిడిపి కార్యాలయంలో నాయకులు కార్యకర్తలతో సమావేశమైన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత



గోరంట్ల ఆగస్టు 4 **కదిలించే వార్త/ ఆగస్టు 04:** పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గోరంట్ల నాయకులు కార్యకర్తలతో సమావేశమైన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత

## పెద్ద మట్లగొంది గ్రామంలో ఫుడ్ పాయిజనింగ్ ఘటనపై తక్షణ స్పందన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ చొరవతో మెరుగైన వైద్య సేవలు

శింగనమల మండలం, **కదిలించే వార్త/ ఆగస్టు 04:** శింగనమల మండలంలోని పెద్ద మట్లగొంది గ్రామంలో నిన్నటి నుండి వాంతులు, విరేచనాలతో బాధపడుతున్న 22 మంది గ్రామస్తులను గుర్తించిన స్థానికులు, వెంటనే శింగనమల ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించారు. బాధితుల్లో 10 మందిని తక్షణమే ఆసుపత్రికి తరలించి, చికిత్స అందించబడుతోంది. ఈ విషయమై శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ స్పందిస్తూ, బాధితుల ఆరోగ్య పరిస్థితిపై వైద్యాధికారులతో నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. ప్రాథమికంగా ఇది కలుషిత నీటి వల్ల అని అనుమానించినప్పటికీ, శనివారం నాగులకు పాలు పోసిన తరువాత ప్రసాదంగా పంచిన పదార్థాల వలన ఫుడ్ పాయిజనింగ్ జరిగిందని వైద్యులు నిర్ధారించారు. ప్రస్తుతం శింగనమల సిహెచ్‌సి ఆసుపత్రిలో అన్ని అవసరమైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే సూచనలతో అదనపు వైద్య సిబ్బంది, మందులు, సదుపాయాలను ఏర్పాటు చేశారు. బాధితుల ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉంది. గ్రామస్తులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గుప్తా ఆదినారాయణ, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కేంద్రీయ విశ్వ విద్యాలయం ను సందర్శించిన

### జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి



అనంతపురం వైద్యం,**కదిలించే వార్త/ ఆగస్టు 04:** గత నాలుగు రోజులు ముందు విద్యాలయంలో కొంత మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయాన్ని తెలుసుకున్న డి యం హెచ్ ఓ డాక్టర్ ఈ బి దేవి వెంటనే స్పందించి మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయించడం జరిగింది ఆ సమయంలో అస్వస్థతకు గురైన విద్యార్థులు కు వివిధ పరీక్షలు నిర్వహించగా వైరల్ ఫీవర్స్ తో పాటు దగ్గు మరియు జలుబు వంటి లక్షణాలు ఉన్నాయని వైద్యులు గుర్తించారు ఆ వెంటనే వైద్యులు చికిత్స అందించారు మరియు అక్కడే హెల్త్ క్యాంపు లు నిర్వహించారు ప్రస్తుత పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవడం కోసం మరోసారి డీ యం హెచ్ ఓ సందర్శించి అక్కడి అధికారులతో మరియు విద్యార్థులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని పై వారితో మాట్లాడి తెలుసు కోవడం జరిగింది.



ఈ సందర్భంగా మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులు వల్ల వైరల్ ఇన్ఫెక్షన్స్ వచ్చావని అందరికి నయము కావడం జరిగిందని తెలిపారు ఐన హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

## ఎస్పీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేధిక కార్యక్రమం..

**బాధితులకు సత్వర న్యాయం అందించండి..**

**పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్.**



రాయచోటి, **కదిలించే వార్త/ ఆగస్టు 04:** ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే అర్జీలను నిర్ణీత గడువులోపు సత్వరం పరిష్కరించాలని జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్. పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ప్రజల నుంచి ఎస్పీ అర్జీలు స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను ముఖాముఖిగా అడిగి తెలుసుకున్నారు. వృద్ధులు, దివ్యాంగులు, మహిళలకు సంబంధించిన ఫిర్యాదులపై సత్వరం స్పందించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రానికి రాలేని వారు జిల్లాలోని పోలీసు స్టేషన్లు, సర్కిల్, సబ్ డివిజన్ కార్యాలయాలలో అర్జీలు సమర్పించవచ్చన్నారు. అనంతరం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల సమస్యలు తెలుసుకుని సత్వరం న్యాయం చేస్తామన్నారు. నడవలేని స్థితిలో ఎస్పీ కార్యాలయానికి వృద్ధురాలు, ఆమె దగ్గరకే వెళ్ళి సమస్యను తెలుసుకున్న ఎస్పీ. సమస్యను పరిష్కరించాలని ఆదేశం. లక్కిరెడ్డిపల్లి మండలం, అనంతపురం వడ్డెపల్లి గ్రామం నుండి బత్తల సుబ్బమ్మ అనే వృద్ధురాలు తన సమస్యను చెప్పుకునేందుకు ఎస్పీ కార్యాలయానికి వచ్చారు. ఎస్పీ ఆమె వద్దకే వెళ్లి సమస్య విన్నారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ చట్ట పరిధిలో వృద్ధురాలి సమస్యను పరిష్కరించాలని లక్కిరెడ్డిపల్లి ఎస్ఐ ని ఆదేశించారు.



## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలన





పులివెందుల **కదిలించే వార్త/ ఆగస్టు 04:** పులివెందుల జెడ్పి.టి.సి ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ ఆగస్టు 12 తేది న పులివెందుల మండలంలో జరగబోవు జడ్పిటిసి ఎన్నికకు సంబంధించి మండలం లోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ సోమవారం పరిశీలించారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు, సిబ్బంది కి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పులి వెందుల డి.ఎస్పీ మురళి నాయక్, సి.ఐ లు ఉలసయ్య, వెంకటరమణ, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సోదరి శ్రావణి కి జన్మదిన శుభాకాంక్షలు....



శింగనమల **కదిలించే వార్త/ ఆగస్టు 04:** శింగనమల శాసనసభ్యులు, సోదరి బండారు శ్రావణిశ్రీ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు కలియుగ ప్రత్యక్షదైవం ఆ వెంకటేశ్వరస్వామి వారు మీకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను.

# రైతుల సమస్యలు ప్రభుత్వానికి పట్టదా?

- కూటమి పాలనలో దయనీయ స్థితిలో అన్నదాతలు
- ఖరీఫ్ ప్రారంభమై 2 నెలలైనా
- 3.26 లక్షల ఎకరాల్లోనే పంటల సాగు
- వర్షాలు కురవకపోతే పంటలన్నీ ఎండిపోయే పరిస్థితి
- ప్రత్యామ్నాయ పంటల సాగుపై ప్రణాళిక ఏదీ?
- క్షేత్రస్థాయిలో వేధిస్తున్న ఎరువుల కొరత
- చీనీ పంటకు గిట్టుబాటు ధర లేని దయనీయం
- ఒక్క సమీక్ష నిర్వహించలేని పరిస్థితిలో ప్రజాప్రతినిధులు
- హెచ్ఎల్‌సీ నార్త్, సౌత్ కెనాల్‌కు నీరు విడుదల చేయాలి
- తక్షణం ఐఏబీ సమావేశం నిర్వహించి
- నీటి కేటాయింపులు చేయాలి
- ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు
- ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి
- వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్
- రైతు సమస్యలపై కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మకు
- వినతిపత్రం అందజేత





అనంతపురం**కదిలించే వార్త/ ఆగస్టు 04:** కూటమి పాలనలో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా రైతులు పెద్ద ఎత్తున పంట నష్టపోయే పరిస్థితులు వస్తున్నాయని, అయినా ప్రభుత్వంలో చలనం లేదని మండిపడ్డారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ఏ సీజన్‌లో పంట నష్టపోతే అదే సీజన్‌లో ఆదుకున్నారని, కానీ నేడు ఆ పరిస్థితి ఎక్కడా కనిపించడం లేదన్నారు. రైతాంగ సమస్యలపై సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లో జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మకు వైసీపీ నాయకులతో కలిసి అనంత వెంకటరామిరెడ్డి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే..“ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అతివృష్టి, అనావృష్టి కారణంగా పెద్ద ఎత్తున జిల్లాలో రైతులు నష్టపోయారు. గత ఏడాది బీమా అందించలేదు. ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదు. ఈ ఏడాది కూడా ఖరీఫ్‌లో వర్షాలు కురవలేదు. జూన్, జూలై మాసాల్లో ఆశించిన వర్షాలు పడలేదు. రైతులు ఆశగా ఎదురుచూసినా ఫలితం లేకుండాపోయింది. జిల్లాలో ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణం 8.50 లక్షల ఎకరాలు ఉంటే కేవలం 3.26 లక్షల మాత్రమే వివిధ పంటలు సాగు చేశారు. జిల్లా వ్యాప్తంగా 38 శాతం మాత్రమే సాగు చేస్తే అవి కూడా ఎండిపోయే పరిస్థితికి వచ్చాయి. ఇప్పటికే కార్తెలన్నీ అయిపోయాయి. పల్లెల్లో దారుణ పరిస్థితులు ఉన్నాయి. జిల్లాలో ఉద్యాన పంటలు ఎక్కువగా ఉన్నాయి. అలాంటి చోట్ల కూడా బోర్లలో నీరు లేవు. చెట్లు ఎండిపోతున్నా పట్టించుకునే నాథులు లేరు. కేవలం మాటలకే పరిమితం అవుతున్నారు. ఎక్కడ చూసినా భూగర్భ జలాలు అడుగంటిపోతున్నారు. రైతులకు ధైర్యం చెప్పే పరిస్థితి లేదు ఎక్కడా కనిపించడం లేదు. పరిస్థితులు ఇంత దారుణంగా ఉన్నా ప్రజాప్రతినిధులు సమీక్ష చేసిన పాపాన పోలేదు. ఆలస్యంగా వర్షాలు పడినా..ఒక వేళ వర్షాలు పడకపోయినా ఏం చేయాలన్న ఆలోచన చేయకుండా అందరూ నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. బోర్ల కింద, హెచ్ఎల్‌సీ, హంద్రీనీవా కింద వరి, పత్తి, మొక్కజొన్న పంటలు సాగు చేసుకుంటే యూరియా, డీఏపీ లభించడం లేదు. యూరియా కొరత లేదని ఓ వైపు ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి అలా లేదు. ప్రైవేట్ వ్యాపారులు, అధికారులు కుమ్మక్కు కావడంతో యూరియా దొరడం లేదు. బస్తా యూరియాపై రూ.50 నుంచి రూ.150 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. కొన్ని చోట్ల కాంప్లెక్స్ ఎరువులు కొంటేనే యూరియా ఇస్తామని చెబుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. మరోవైపు తుంగభద్ర డ్యాం పొంగిపొర్లుతోంది. శ్రీశైలం డ్యాం నుంచి నీరు సముద్రంలోకి వెళ్లిపోతోంది. నీరు పుష్కలం వస్తున్నాయని చెబుతున్నా ఇప్పటి వరకు హెచ్ఎల్ నార్త్, సౌత్ కెనాల్‌కు నీరు వదల్లేదు. ఆ నీరయినా వస్తే ఆయకట్టులో పంటలు సాగు చేయవచ్చు. భూగర్భ జలాలు కూడా పెరుగుతున్నాయి. ఉద్యాన పంటలు కాపాడుకునే అవకాశం ఉంది. అయినా దీని గురించి ఎవరూ ఆలోచించడం లేదు. ఇక కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఏడాది కాలంలో 250 మంది ఆత్మహత్య చేసుకున్నారు. అనంతపురం జిల్లాలో 46 మంది ఆత్మహత్య చేసుకున్నారు. కానీ ఇంత వరకు రైతు కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించలేదు. రైతాంగం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. వాటిని పరిష్కరించని పక్షంలో రైతులతో కలిసి పోరాటం చేస్తాం” అని అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. అదేవిధంగా రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచి ఎమ్మార్పీ ధరలకే విక్రయించేలా చూడాలని డిమాండ్ చేశారు. కరువు పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో వలసలు ప్రారంభం కాకుండా గ్రామాల్లోనే ఉపాధి పనులు కల్పించాలని కోరారు. గత ఏడాదికి సంబంధించి రైతు భరోసా (అన్నదాత సుఖీభవ) డబ్బుల బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. కేంద్రంతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకు ఏటా ఇస్తానన్న రూ.20 వేలు ఇవ్వాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తొలగించిన 7 లక్షల మంది రైతులకు వెంటనే పెట్టుబడి సహాయాన్ని వారి ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. చీనీ తోటలకు అనంతపురం జిల్లా ప్రసిది అని, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 92 వేల ఎకరాల విస్తీర్ణంలో సాగు జరుగుతోందన్నారు. గతంలో టన్ను చీనీ రూ.40 వేలు పలుకుతుండగా ఇప్పుడు రూ.20 వేలకు మించడం లేదని పేర్కొన్నారు. చీనీ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా హెచ్ఎల్‌సీ, హంద్రీనీవా ద్వారా నీటి విడుదల జరుగుతున్న నేపథ్యంలో ఇరిగేషన్ అడ్వయిజరీ బోర్డ్ (ఐఏబీ) సమావేశం నిర్వహించి నీటి కేటాయింపులు చేయాలన్నారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో వలసలు ప్రారంభం కాకుండా స్థానికంగానే గ్రామాల్లో ఉపాధి కల్పించాలని కోరారు. కార్యక్రమంలో తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, వైసీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఏరాశి నారాయణరెడ్డి, అనుబంధ విభాగాల జిల్లా ఇన్‌చార్జ్ ఉదయ్ కుమార్, రైతు విభాగం మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నరేంద్రరెడ్డి, రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి భాస్కర్ రెడ్డి, వైయస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి, సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి, బిసి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్లయ్య, మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి జానీ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీటీసీ నీలం భాస్కర్, గ్రీవెన్స్ సెల్ శింగనమల నియోజవర్గ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, వైసీపీ నాయకులు చెన్నంపల్లి వెంకటరెడ్డి, కొత్తపల్లి నాగలింగారెడ్డి, పురుషోత్తం, శ్రీనివాసులు, సుంకిరెడ్డి, నారాయణస్వామి, కసిరెడ్డి కేశవరెడ్డి, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## తాడిపత్రి పోరాట కాలనీలో 75వ వాల్మీకి యాత్ర వైభవంగా నిర్వహణ

### వాల్మీకి సేవాదళ్ సంగం పార్లమెంటు అధ్యక్షుడు బుల్లెట్ లింగమయ్య నేతృత్వంలో




తాడిపత్రి, **కదిలించే వార్త/ ఆగస్టు 04:** తాడిపత్రి మండల పట్టణంలోని పోరాట కాలనీలో 75 వ వాల్మీకి యాత్రను వాల్మీకి సేవాదళ్ ఘనంగా నిర్వహించింది. వాల్మీకి మహర్షి స్ఫూర్తితో సంఘటితంగా సాగుతున్న ఈ యాత్రలు ప్రజల్లో ధార్మిక చైతన్యాన్ని పెంచుతూ, సామాజిక న్యాయం పట్ల అవగాహనను కలిగిస్తున్నాయి. ప్రతి యాత్రా కార్యక్రమం ప్రత్యేకతను సంతరించుకుంటూ, ప్రజల్లో సేవా భావాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ యాత్రకు వాల్మీకి సేవాదళ్ పార్లమెంటు అధ్యక్షుడు శ్రీ బుల్లెట్ లింగమయ్య గారు నాయకత్వం వహించారు. ఆయన మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రచించిన రామాయణం ఎంతో శ్రేష్ఠమైన గ్రంథం. అది ఒక వ్యక్తిగత మార్గదర్శకం మాత్రమే కాకుండా, సమాజాన్ని మార్గనిర్దేశనం చేసే ఒక జీవంత గాథ. వాల్మీకి ఆశయాల అనుసరణతో సమానత్వం, బంధుత్వం, సేవా ధర్మం వంటి విలువలు వ్యక్తిగతంగా, సామూహికంగా నిలబడతాయి,” అని వ్యాఖ్యానించారు. యాత్రలో భాగంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పురుషులు, మహిళలు,పిల్లలు సంప్రదాయ దుస్తుల్లో, నినాదాలతో, బానర్లు, ధ్వజాలతో యాత్రలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పాదెరజ్ఞానం, దారి మధ్య ఆధ్యాత్మిక సందేశాల ప్రాచుర్యం,భక్తిగీతాల నినాదాలతో మారుమోగిన యాత్ర రూట్ విశేషంగా ఆకట్టుకుంది. ఈ యాత్రలో వాల్మీకి సేవాదళ్ సభ్యులు పౌరులకు తాగునీరు, ప్రసాదాలు పంపిణీ చేశారు. అంతేగాక, యాత్ర ముగింపు కార్యక్రమంలో సమాజంలోని విద్యార్థులకు నోట్‌బుకులు, పుస్తకాలు అందజేయడం జరిగింది. యాత్రలో పాల్గొన్న పెద్దలు, యువత, మహిళలు సేవాదళ్ చేసిన సేవలను అభినందించారు. వాల్మీకి సేవాదళ్ ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రతి సోమవారం యాత్రను జరుపుతుండటమే కాదు, ప్రతి యాత్రను సేవా కార్యక్రమాలతో మేళవించి సమాజహితం కోసం ఉపయోగపడేలా చేస్తామని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున ఈ యాత్రల్ని నిర్వహించి వాల్మీకి మహర్షి మార్గాన్ని యువతకు చేరవేసే ఉద్దేశంతో కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు.

## చిన్ని కి హార్థిక జన్మదిన శుభాకాంక్షలు



విజయవాడ **కదిలించే వార్త/ ఆగస్టు 04:** విజయవాడ పార్లమెంటు సభ్యులు, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరవ కేశినేని శివనాథ్ (చిన్ని)కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. కలియుగ ప్రత్యక్షదైవం ఆ వెంకటేశ్వరస్వామి వారు మీకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను.

## కూటమి నేతల ఎన్నికల హామీలు ఏమయ్యాయి

### మేయర్ మహమ్మద్ వసీం



అనంతపురం అర్బన్, **కదిలించే వార్త/ ఆగస్టు 04:** ఎన్నికల సమయంలో కూటమి నేతలు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని నగర మేయర్ మహమ్మద్ వసీం ప్రశ్నించారు.నగర పరిధిలోని 19వ డివిజన్ లో మేయర్ మహమ్మద్ వసీం బాబు షూరిటి మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటా పర్యటించి క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేయించి చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ ఎన్నికలపుడు సూపర్ సిక్స్, సూపర్ సెవన్ అంటూ మ్యానిఫెస్టో విడుదల చేసి అధికారంలోకి వచ్చాక తొలి ఏడాది పూర్తిగా ఎగరగొట్టి రెండో యేడాది అరకొరగా అమలు చేస్తూ ప్రజలను మోసం చేశారని విమర్శించారు.బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా తాము ప్రజల వద్దకు వెళ్తుంటే వైసీపీ హయాంలోనే తమకు సంక్షేమ పథకాలు బాగా అందేవని,రెట్టింపు పథకాలు ఇస్తామని కూటమి నేతలు చెపితే ఓటువేసి మోసపోయామని ప్రజలు చెపుతున్నారన్నారు .నగరంలో సైతం గతంలో ఎన్నడూ లేని రీతిలో 19వ డివిజన్ పరిధిలో వైసీపీ హయాంలో రూ.1.20కోట్ల వ్యయం



చేసి రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు..కార్యక్రమంలో కార్పొరేటర్ కమల్ భూషణ్,వైసీపీ సీనియర్ నేతలు అనంత చంద్రారెడ్డి, ఏకేఎస్ ఫయాజ్,అనుదీప్ రెడ్డి నాయకులు షేక్ జావిద్,రామచంద్ర, షాను,కుమార్, మనోజ్,శివ,సాయి,శివారెడ్డితదితరులు పాల్గొన్నారు.

## పూసపాటి అశోక్ గజపతి రాజు ని మర్యాదపూర్వకంగా కలిసి,శాలువా కప్పి అభినందనలు తెలిపిన అనంతపురం పార్లమెంట్ సభ్యులు శ్రీ అంబికా లక్ష్మీనారాయణ



న్యూఢిల్లీ **కదిలించే వార్త/ ఆగస్టు 04:** న్యూ ఢిల్లీలో ఇటీవల గోవా గవర్నర్ గా నియమితులైన శ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజు ని మర్యాదపూర్వకంగా కలిసి,శాలువా కప్పి అభినందనలు తెలిపిన అనంతపురం పార్లమెంట్ సభ్యులు శ్రీ అంబికా లక్ష్మీనారాయణ

## మహా మృత్యుకాల హెచ్చరిక!

ఉష్ణమండల అడవులను కాపాడుకోగలిగితేనే కర్బన ఉద్గారాలను తగ్గించి వాతావరణాన్ని రక్షించుకోగలుగుతామని తాజా అధ్యయనం ఒకటి స్పష్టీకరిస్తోంది. పర్యావరణ మార్పులకు కారణమవుతున్న మానవ చర్యలపై అది ఆందోళన వ్యక్తంచేస్తోంది. దాన్ని పట్టించుకోకపోతే నష్టపోయేది మనమే! భూమిపై 53.88 కోట్ల సంవత్సరాల క్రితం మొదలైన పేలియోజోయిక్ యుగంలో చివరి అంకమైన పెర్మియన్ దశ 29.89 కోట్ల సంవత్సరాల నుంచి 25.19 కోట్ల సంవత్సరాల మధ్య నడిచింది. పెర్మియన్ దశలోనే భూమిపై పాంజియా అనే మహా ఖండం ఏర్పడింది. పెర్మియన్ దశ తరవాత 25.2 కోట్ల ఏళ్ల నుంచి 24.7 కోట్ల ఏళ్ల వరకు తొలి ట్రయాసిక్ దశ నడిచింది. పెర్మియన్– తొలి ట్రయాసిక్ దశల మధ్య భూమిపై వాతావరణ ఉత్పాతం సంభవించింది. ఇంతవరకు భూమిపై అయిదుసార్లు జీవజాతులు అంతమైపోగా, వాటిలో ఒకటి ఈ కాలంలోనే సంభవించింది. పెర్మియన్– తొలి ట్రయాసిక్ దశల మధ్య భూమిపై 80శాతం జీవరాశులు అంతరించి పోయాయి. దీన్నే మహా మృత్యుకాలంగా పరిగణిస్తారు.

### అంతుచిక్కని రహస్యం

మహా మృత్యుకాలంలో అతి శీతల సైబీరియాలో అగ్ని పర్వతాల మహా విస్ఫోటనాలు సంభవించాయి. వాతావరణంలోకి కనీవినీ ఎరుగనంత కర్బన ఉద్గారాలు విడుదలయ్యాయి. అవే మహా విలయానికి మూలకారణాలయ్యాయి. సైబీరియాలో భూమి కేంద్రక పెంకు (క్రస్ట్) గుండా మాంటిల్ శిలా ద్రవం ఉవ్వెత్తున విరజిమ్మడం వల్ల వాతావరణంలోకి భారీ పరిమాణంలో కర్బన ఉద్గారాలు చొచ్చుకొచ్చాయి. పెర్మియన్–ట్రయాసిక్ కర్బన ఉద్గారాల వల్ల 80శాతం భూ, జల జీవజాతులు అంతరించిపోయాయి. కార్బన్ డయాక్సైడ్, నీటి ఆవిరి, సల్ఫర్ డయాక్సైడ్‌లతో నిండిన ఉద్గారాలివి. సల్ఫర్ డయాక్సైడ్ కర్బన ఉద్గారం కాకపోయినా అది నీటి ఆవిరితో కలిసినప్పుడు ఆమ్ల వర్షం కురవడమే కాదు, తీవ్ర వాయు కాలుష్యమూ ఏర్పడుతుంది. సల్ఫర్ డయాక్సైడ్ వాతావరణంలో సృష్టించే ఏరోసాల్స్ వల్ల వాతావరణంలో వేడి పెరిగిపోతుంది. అగ్నిపర్వతాలు విరజిమ్మే వాయువులలో మీథేన్ కూడా ఉండి భూఉష్ణోగ్రతను పెంచేస్తుంది. పెరిగిపోయిన కర్బన ఉద్గారాలు, వాయు, సముద్ర కాలుష్యాలు కలిసి సముద్రాలను విపరీతంగా వేడెక్కించాయి. ఈ మహోగ్ర ఉష్ణ పరిస్థితులు ఏకంగా 50 లక్షల సంవత్సరాలపాటు కొనసాగి భూమిని కొలిమిలా మార్చేశాయి. దీనికి కారణమేమిటో శాస్త్రజ్ఞులకు ఇప్పటికీ అంతుచిక్కలేదు. కార్బన్ డయాక్సైడ్ కలిసిన వర్షపు నీరు కొంత ఆమ్లత్వాన్ని సంతరించుకుంటుంది. దానివల్ల రాళ్లలోని సిలికాన్ కరిగిపోయి స్థిరమైన కార్బనేట్ శిలలుగా మారతాయి. దీనివల్ల కర్బన విభజన జరిగి పర్యావరణం మళ్లీ స్థిరత్వం సంతరించుకుంటుంది. దానివల్ల వాతావరణంలోని కార్బన్ డయాక్సైడ్ అగ్నిపర్వత విస్ఫోటనాలకు ముందునాటి స్థాయికి తగ్గిపోవాల్సి ఉన్నా అలా జరగలేదు. భూతల, సముద్రతల పర్యావరణ వ్యవస్థలు లక్ష సంవత్సరాలైనా పూర్వ స్థితికి రాలేదు. ఈ విపరీత పరిణామంపై వుహాన్‌లోని చైనా భూతత్వ శాస్త్రాల విశ్వవిద్యాలయం,

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur. ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710